జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభ్యులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును
వివరాలకు ఈ క్రింది నెంబర్లలలో సంప్రదించగలరు
9000621111, 9440137451


సంపుటి 15 సంచిక 223 విశాఖపట్నం | శుక్రవారం 29 ఏప్రిల్ 2022 | 8 పేజీలు | వెల : 5.00

# గొప్ప యజ్ఞాన్ని అడ్డుకోవాలని చూశారు: జగన్



అనకాపల్లి: రాష్ట్రంలో సొంతిల్లు లేని కుటుంబం ఉండబోదని మాటిచ్చాం.. ఇచ్చిన మాట కంటే మెరుగైన సౌకర్యాలతో ఇళ్లు కట్టించి తీరతామని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. నవరత్నాల్లో భాగంగా.. సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం లేఅవుట్‌లో నిర్మించిన మోడల్ హౌస్‌ను సీఎం జగన్ పరిశీలించారు. అనంతరం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని.. బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ ఒక్కకాలనీలోనే దాదాపుగా 10, 228 ప్లాట్లు ఇళ్ల నిర్మాణం జరగబోతోందని, పదివేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు ప్రభుత్వమే భరిస్తోందని సీఎం జగన్ చెప్పారు. "ఇళ్లు అనేది ఒక శాశ్వత చిరునామా. తర్వాతి తరానికి ఇచ్చే ఆస్తి. అలాంటి ఇళ్లను ఇవ్వడం ద్వారా ఒక సామాజిక హోదా కల్పించినట్లు అవుతుంది. స్థలం, ఇళ్ల నిర్మాణం, ఇతర సౌకర్యాలు.. మొత్తం కలిపి అక్షరాల పదిలక్షల రూపాయల దాకా ఖర్చు అవుతుంది. ఆ ఖర్చును ఒక అన్నగా, తమ్ముడిగా అక్కాచెల్లెమ్మల తరపున భరించే అవకాశం ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు" అంటూ సీఎం జగన్ తెలియజేశారు."ఈ మంచి పనికి పదహారు నెలల కిందటే అడుగులు వేశాం. కానీ, మన ప్రభుత్వం మంచి చేస్తుంటే కడుపు మంటతో కొందరు రగిలిపోతున్నారు. మన పాలనకు, నాకు ఎక్కడ మంచి పేరు దక్కుతుందోనే మోనని అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ, ఇప్పటికి కల సాకారమైంది. కోర్టు వ్యవహారాలు పూర్తికావడానికి సుమారు 489 రోజులు పట్టిందని.. ఈ కార్యక్రమం కోసం ఎప్పటికప్పుడు ఏజీతో చర్చిస్తూ వచ్చామని ఆయన అన్నారు. దేవుడి దయ వల్ల సమస్య తీరిపోయి.. లక్షల మందికి మేలు చేసే అవకాశం కలిగినందుకు సంతోషంగా ఉంద"ని సీఎం జగన్ అన్నారు. పాదయాత్రలో, ఎన్నికల ప్రణాళికలో 25 లక్షల మందికి పైగా ఇళ్లు కటిస్తామని మాటిచ్చాం. కానీ, అదనంగా, మెరుగైన సౌకర్యాలతోనే ఇళ్లులు కట్టిస్తామని సీఎం జగన్ సగర్వంగా తెలియజేశారు. ఇప్పటికే రెండో దశ ఇళ్ల నిర్మాణం కూడా ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. అర్హులైన వాళ్లకు ఇంటి స్థలం ఇప్పించే బాధ్యత తనదని, ఈ కార్యక్రమం తర్వాత రాష్ట్రంలో ఇంటి అడ్రస్ లేకుండా ఒక్క కుటుంబం కూడా ఉండబోదని సీఎం జగన్ ఉద్ఘాటించారు. రోజుకో అబద్ధ ప్రచారంలో మునిగిపోతున్న దుష్టచతుష్టయం చేస్తున్న కుయుక్తులను, మంచిని చేస్తుంటే అడ్డుకుంటున్న ప్రయత్నాలను గమనించాలని ప్రజలను కోరారు సీఎం జగన్.

## పాఠశాల పెచ్చులు పడి.. ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు



కర్నూలు: కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల కేంద్రంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో స్లాబు పెచ్చులు ఊడిపడి ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. 2వ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ క్లాస్ రూమ్ లో ఉండగా ఒక్కసారిగా సీలింగ్ పై కప్పు పెచ్చులు ఊడిపడ్డాయి. దీంతో తరగతి గదిలో ఉన్న సఫాన్, అరీఫ్ అనే విద్యార్థుల తలకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థకు చేరాయని ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాఠశాలను మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

**గోనెగండ్ల ఘటనపై చంద్రబాబు ఆవేదన :**
కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల ప్రాథమికోన్నత పాఠశాలలో పైకప్పు పెచ్చులు రాలి చిన్నారుల తలలకు తీవ్ర గాయాలైన ఘటన బాధాకరమని తెదెపా అధినేత చంద్రబాబు నాయుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాడు-నేడు అంటూ ప్రచారం చేసుకోవడం తప్ప ఈ ప్రభుత్వం పాఠశాలల పునరుద్ధరణ కోసం ఏమీ చేయడం లేదనడానికి ఈ ఘటనే ఉదాహరణగా పేర్కొన్నారు. చిన్నారులకు గాయాలు కావడం బాధాకరమన్నారు. ఇకనైనా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం శ్రద్ధ చూపాలన్నారు.

## గవర్నర్ బిశ్వభూషణ్‌ను కలిసిన జగన్ దంపతులు



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సుప్రవ హరిచందన్ దంపతులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, భారతి దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం సాయంత్రం రాజ్ భవన్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా, ఇతర అధికారులు స్వాగతం పలికారు. గవర్నర్, సీఎంల మధ్య దాదాపు గంటకు పైగా జరిగిన భేటీలో విభిన్న అంశాలు చర్చకు వచ్చాయి. సమకాలీన రాజకీయ, సామాజిక అంశాలపై లోతుగా సమాలోచించారు. కొత్త జిల్లాల వ్యవస్థతో పాలన ప్రజలకు మరింత చేరువయ్యిందని సీఎం గవర్నర్‌కు వివరించారు. నూతన జిల్లాలలో కార్యాలయాలు అన్ని ఒకే ప్రాంగణంలో ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## మానవ మృగాలలో ఒక్కరికైనా శిక్ష వేశారా?: లోకేష్



గుంటూరు: గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో మహిళపై హత్యాచారం ఘటనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన దారుణం అని ఆయన అన్నారు. సామూహిక అత్యాచారానికి పాల్పడి బలిగొన్న మృగాళ్లని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైసీపీ అరాచక పాలనలో మహిళలు బయటకి రావాలంటేనే భయపడుతున్నారని టీడీపీ నారా లోకేష్ అన్నారు. దాడికి గురైన ఒక యువతికి న్యాయం చేయాలని పోరాడుతుండగానే ఇంకో మహిళ పై అఘాయిత్యం జరుగుతోందని మండిపడ్డారు. రేపిస్టులని ఉరి తియ్యాల్సిన ప్రభుత్వం, బాధిత కుటుంబాలకి మద్దతుగా నిలిచేవారికి నోటీసులు ఇస్తూ.. కేసులు నమోదు చేస్తూ తాలిబన్ల పాలనని తలపిస్తోందని విమర్శించారు. అత్యాచారాలు, హత్యలతో బరితెగించిన నిందితులని ప్రభుత్వం చూసీచూడనట్లు వదిలేస్తుండడం వల్లే నేరగాళ్లు చెలరేగిపోతున్నారని ఆరోపించారు. వైసీపీ పాలనలో ఇప్పటివరకు 800 మందికి పైగా మహిళలపై అఘాయిత్యాలకి పాల్పడిన మానవ మృగాలలో ఒక్కరికైనా శిక్ష పడి వుంటే ఇలాంటి నేరస్తులకు భయం పుట్టేది అని లోకేష్ అభిప్రాయపడ్డారు.

## పదో తరగతి ప్రశ్నాపత్రాల లీకేజీ..

**పాపమంతా నారాయణ సిబ్బందిదే**



కర్నూలు: ఏపీ పదో తరగతి పరీక్షల్లో అక్రమాలు జరిగాయన్న ఘటనలపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మాల్ ప్రాక్టీస్‌లో నారాయణ విద్యాసంస్థల సిబ్బందిదే ప్రధాన పాత్రగా తేల్చారు. దీనికి సంబంధించిన వాట్సాప్ చాట్ కూడా వెలుగులోకి వచ్చింది. చిత్తూరు పదో తరగతి పరీక్షా పత్రాల మాల్‌ప్రాక్టీస్‌లో తిరుపతి నారాయణ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ గిరిధర్‌రెడ్డిని నిందితుడిగా గుర్తించారు. అలాగే తిరుపతి ఎన్ఆర్ఐ కాలేజ్ లెక్చరర్ సుధాకర్‌ను నిందితులుగా గుర్తించారు. వీరిద్దరిపై కేసులు నమోదు చేశారు. నారాయణ విద్యాసంస్థల అధినేత గత ప్రభుత్వంలో మంత్రిగా కూడా పనిచేశారు. ఆనాడు ప్రభుత్వాన్ని అడ్డంపెట్టుకుని యథేచ్చగా అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు కూడా అదే మాదిరిగా అక్రమాలకు పాల్పడేందుకు ప్రయత్నించగా పోలీసులు వాటిని అడ్డుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తులోఆడుకునే ప్రయత్నాలు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

## వైసీపీకి ఈ సారి సింగిల్ డిజిట్ వస్తేనే గొప్ప: చంద్రబాబు



అమరావతి: అసమర్థ పాలనతో సీఎం జగన్ ఎప్పుడో జీరో అయ్యారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ఏం సాధించాడని జగన్ మళ్లీ గెలుస్తారని, వైసీపీకి ఈ సారి సింగిల్ డిజిట్ వస్తేనే గొప్ప అని పార్టీ నేతలతో సమావేశంలో సీఎం జగన్‌పై చంద్రబాబు మండిపడ్డారు. నెత్తిన పెట్టుకున్న వైసీపీ కుంపటిని ఎప్పుడు దింపెయ్యాలా అని జనం చూస్తున్నారని తెలిపారు. ఏ రంగంలో అయినా నాడు- నేడుపై చర్చకు టీడీపీ సిద్ధమని చెప్పారు. నియోజకవర్గాల్లో సమాంతర వ్యవస్థలు నడిపితే కుదరదని, టీడీపీ నిరసనలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనతో జగన్ ఉలిక్కిపడ్డారని విమర్శించారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని జగన్‌కు అర్థం అయ్యిందని.. దాన్ని కప్పిపుచ్చేందుకే 175 సీట్లు గెలుస్తామని నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. (మిగతా 2లో..)

## ఐఎఎస్‌లకు సామాజిక సేవా శిక్షను నిలిపివేసిన హైకోర్టు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక శిక్షను ఎదుర్కొంటున్న ఆరుగురు ఐఏఎస్ అధికారులకు హైకోర్టులో తాత్కాలికంగా ఊరట లభించింది. నెలకోసారి సంక్షేమ వసతిగృహంలో సామాజిక సేవ చేయాలని గతంలో హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాలు జారీ చేయడంతో ఇటీవల ఆరుగురు ఒక్కో హాస్టల్‌లో సేవలందించారు. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసుకోగా ఇవాళ ఆరుగురు ఐఏఎస్‌లకు విధించిన సామాజిక శిక్ష 8 వారాల పాటు నిలిపివేస్తు హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును ఇచ్చింది. పాఠశాలల ఆవరణలో సచివాలయాల నిర్మాణం వద్దంటూ హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను ఏపీ అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. దీనిపై పలుమార్లు విచారణ సాగగాఅధికారుల తీరులో మార్పు రాకపోవడంతో కోర్టు సీరియస్ అయింది. కోర్టు ధిక్కరణగా పరిగణిస్తూ 8 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి సంచలన తీర్పు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల స్థలంలో గ్రామ సచివాలయాల ఏర్పాటు, కేబీకే కేంద్రాల ఏర్పాటు




చేయవద్దని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను దిక్కరించిన 8 మంది ఐఏఎస్‌లకు జైలు శిక్ష ఖరారు చేసింది. అయితే వారి విజ్ఞాపనను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకున్న (మిగతా 2లో..)

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# వాలంటీర్స్ సేవలు అభినందనీయం

కారంపూడి...ఏప్రిల్28...ప్రజాపాలన... ప్రతినిధి.... మండలంలోని కాచవరం. ఇనుపరాజపల్లి. బట్టువారి పల్లి. గాదేవారిపల్లి. చిన కొదమ గుండ్ల. మరియు వేపకంపల్లి గ్రామాలలో అభ్యుదయ వనితీరు కలిగిన వాలంటీర్ల అభినందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారికి అందించనున్న సేవ వజ్రా. సేవరత్నా .సేవా మిత్ర. లని అందించి వారిని సన్మానించే అభినందన సభకు ప్రభుత్వ విప్ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు వైస్సార్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యనుముల మురళీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు అనంతరం సేవా వజ్రా. సేవామిత్ర. సేవా రత్న. లకి ఎంపికైన వాలంటీర్లకు మెమొంటోల తో పాటు వారిని దృశ్యాలతో ఘనంగా సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కులమత బేధాలు లేకుండా వారి ఇంటి వద్దకే ప్రభుత్వ పతకాలు తెచ్చి పేద ప్రజలను పథకాల విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కోడి కూయక ముందే తెల్లవారు జామున ఇంటి వద్దకు వచ్చి నిద్రలేపి వారికి పింఛన్ చేతిలో పెట్టి వారి కుటుంబ సభ్యుడిలో ఒకడిగా మెలుగుతూ అర్హులైన పేద ప్రజలకు మీ వెంటే మేముంటాం అంటూ వారికి భరోసా కల్పిస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం వారి ఇంటి వద్దకే చేరవేస్తూ ఒక సైనికుడిలా పని చేసిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని ప్రతి ఒక్క అధికారి ప్రజలకి సేవ చేసే విషయంలోనూ వారికి ప్రతి ఒక్కరూ తమ వృత్తి మాత్రమే అనుకోకుండా .వచ్చిన ప్రజలు కూడా మా కుటుంబ సభ్యులే అన్నభావనతోనే పనిచేసి అర్హులైన వారికి తగిన విధంగా చెయ్యాలని. వివిధ పనుల నిమిత్తం తమ ఆఫీసులకు. వచ్చిన ఏ విషయంలోనైనా వారిపై దురుసుగా ప్రవర్తించడం వేదించడం లేకుండా చూడాలని అలాగే వేసవికాలం దృశ్యా ప్రతి గ్రామంలోనూ తాగునీట సమస్య రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని త్వరలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వైఎస్ఆర్సిపి అందిస్తున్న పథకాలు. ప్రజలకి ఏ పథకాల రూపంలో ఎంత అందుకుంటున్నారు వివరించి వారి కష్ట నష్టాలను అడిగి తెలుసుకుంటామని అలాగే వారికి పెన్షన్ విషయంలో గాని మరే విషయంలోనైనా వారిని ఇబ్బంది పెట్టిన వారిని ఎవరైనా సరే వదిలిపెట్టే సమస్య లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు పెద్ద కొడుకు లాగా వారి కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజలకు కోసం ఎంతో శ్రమిస్తున్న ఆయన వెంటే నడుస్తూ ఆయన బాటలోనే పయనిస్తూ అవినీతికి ఎక్కడ తావే లేకుండా చేయడమే తమ ధ్యేయమని రానున్న రోజుల్లో మాచర్ల నియోజకవర్గాన్ని అబివృద్ధి లో రాష్ట్రంలోనే ప్రధమ స్థానానికి తీసుకెళ్లడానికి తాను ఎంతటి కష్టాన్నయినా భరిస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు



ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాస్ రెడ్డి. ఎంపీడీవో బాలునాయక్. జెడ్పిటిసి షేక్ షఫీ. మరియు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు మరియు గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఎస్‌లకు సామాజిక సేవా శిక్షను నిలిపివేసిన హైకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు వారి శిక్షను తగ్గిస్తూ సామాజిక శిక్షను విధించింది. 10 నెలల పాటు సంక్షేమ వసతి గృహంలో ఒకరోజు సొంత ఖర్చులతో విద్యార్థులకు సేవలందించాలని ఆదేశాలు జారీ చేసింది. 8 మందిలో ఇప్పటికే అప్పీల్ చేసిన ఇద్దరు ఐఏఎస్‌లకు సామాజిక శిక్షను తాత్కాలిక నిలుపుదల చేయడంతో మిగత ఆరుగురు కూడా కోర్టుకు అప్పీలు చేసుకున్నందుకు ఈ రోజు శిక్ష అమలు 8 వారాల పాటు నిలుపుదల చేసింది.

## వైసీపీకి ఈ సారి సింగిల్ డిజిట్ వస్తేనే గొప్ప: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

జగన్‌ను మళ్లీ ఎందుకు గెలిపిస్తారని, పన్నులతో ప్రజలను బాధినందుకా.. ఇరిగేషన్, వ్యవసాయ రంగాలను నిర్వీర్యం చేసినందుకా?, తన వైఫల్యాలతో పోలవరం, అమరావతి లాంటి ప్రాజెక్టులను బలిచేసినందుకా? అని చంద్రబాబు ప్రశ్నించారు. ఒక నియోజకవర్గ ఇంచార్జ్...ఇంకో నియోజకవర్గంలో వేలు పెట్టడానికి వీలులేదని, నియోజకవర్గంలో ఇంచార్జ్‌కు వ్యతిరేకంగా గ్రూపులు కడితే సహించేది లేదని....ఇంచార్జ్ కూడా అందరినీ కలుపుకుని పని చేయాల్సిందే అని చంద్రబాబు చెప్పారు. ఈ మూడేళ్లు బయటకు రాని కొందరు నేతలు...ఇప్పుడు తెలుగు దేశం గెలుపు ఖాయం అని తెలిసి యాక్టివ్ అవుతున్నారని చంద్రబాబు తెలిపారు.

## గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): బొల్లాపల్లి మండలంలోని పలుకూరు గ్రామంలోని గ్రామ సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అతిథిగా గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుల మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా సీఎం జగన్ గారు ఇచ్చిన హామీలో ప్రధానమైనది గ్రామల్లోనే పాలన. ఈ నేపథ్యంలో గ్రామ సచివాలయాలు గ్రామ స్వరాజ్యసాధనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. గ్రామంలోనే ఉద్యోగాలు కల్పించారు. సచివాలయాల్లో శాశ్వత ఉద్యోగాలు ఇచ్చారు. ప్రతి 50 ఇళ్ళకు ఒక వాలంటీర్. సేవలందించడానికి వచ్చారు. మళ్లీ పల్లెలకు కొత్త కళ వచ్చింది. గ్రామాలకు ఆస్తులు వచ్చాయి. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీలు. ఇలా ప్రతి గ్రామానికి విలువైన ఆస్తులు సమకూర్చబడ్డాయి. పూర్వం మండల వ్యవస్థ, తాలుకా వ్యవస్థల్లో జరిగిన పరిస్థితులను కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని,ఈ రోజు ఏదైనా ఇబ్బంది వస్తే సచివాలయంలో 72 గంటల్లో సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పరిపాలన ప్రజల గుమ్మం ముందుకే వచ్చిందని అన్నారు. గ్రామ వాలంటీర్ వ్యవస్థ ద్వారా దాదాపు 500 సమస్యలకు పరిష్కారం చూపుతున్నారని, గ్రామ సచివాలయాల్లో 14 మంది శాశ్వత ఉద్యోగులను ఏర్పాటు చేసి గ్రామాల్లో ఏదైనా ఇబ్బంది వస్తే ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉండి ఆ సమస్యలను పరిష్కరిస్తారని మరియు ప్రతి సచివాలయంలో మహిళల రక్షణ కొరకు ఒక మహిళా కానిస్టేబుల్ కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు.

## గృహ నిర్మాణ లబ్ధిదారుల సౌలభ్యం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు



మచిలీపట్నం : జగనన్న లేఅవుట్లలో నివాసస్థలం పొందిన ప్రతి ఒక్కరూ విధిగా పక్కాగృహం నిర్మాణం చేయాల్సిందేనని , ఏమైనా సందేహాలు లబ్ధిదారులకు ఉంటే కంట్రోల్ రూమ్ సిబ్బందిని తక్షణమే సంప్రదించి తమ శాఖ సేవలు ఉపయోగించుకోవాలని గృహనిర్మాణ శాఖ జిల్లా ఉన్నతాధికారి రామచంద్రన్ స్పష్టం చేశారు. గురువారం ఆయన మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న చిన కరగ్రహారం, పెడన మునిసిపాలిటీ పరిధిలోని పల్లోటి పాఠశాల-2 లే అవుట్‌లను తనిఖీ చేశారు . హౌసింగ్ ఈఇ, డిఈఇ, ఏఇ, రెవెన్యూ, మున్సిపల్ కమీషనర్, పెడన, కౌన్సిలర్లు, సచివాలయం సిబ్బంది అధికారులతో కలిసి గృహ నిర్మాణాలను పరిశీలించారు. పలువురు లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి నివాస స్థలం పొందిన ప్రతి ఒక్కరు విధిగా గృహం నిర్మించుకుంటేనే సంపూర్ణ హక్కులు సొంతమవుతాయన్నారు. గృహనిర్మాణంకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చే నిధులు విషయం లేదా ఇసుక, సిమెంటు, ఇనుము సరఫరా, భవన నిర్మాణ కార్మికుల కూలి విషయం తదితర విషయాలకు సంబంధించి లబ్ధిదారులకు ఏమైనా సందేహాలు ఉంటే నేరుగా మచిలీపట్నంలోని హౌసింగ్ శాఖ కార్యాలయంలో గురువారం నుంచి ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ వద్దకు వచ్చి నేరుగా ముఖాముఖిగా సంప్రదించి నివృత్తి చేసుకోవాల్సిందిగా గృహనిర్మాణ శాఖ జిల్లా ఉన్నతాధికారి రామచంద్రన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పార్స్ సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం జడ్పీటిసిగా మట్టుకొయ్య చిరంజీవి నియామకం



సత్తెనపల్లి ఏప్రిల్,28 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం జడ్పీటిసిగా మట్టుకొయ్య చిరంజీవి నియమితులయ్యారు. ఈ మేరకు సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం జడ్పీటిసి గా కటికల రవి కుమార్, మట్టుకొయ్య చిరంజీవి ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు మట్టుకొయ్య చిరంజీవి నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## పార్స్ సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడుగా దేవరకొండ వర్ధన్ నియామకం



సత్తెనపల్లి ఏప్రిల్,28 ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడుగా దేవరకొండ వర్ధన్ నియమితులయ్యారు. ఈ మేరకు సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కటికల రవి కుమార్, దేవరకొండ వర్ధన్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు దేవరకొండ వర్ధన్ నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేసారు.

## వైస్సార్సీపీ లో చేరిన కొప్పుకొండ లోని 80 బీసీ కుటుంబాలు



వినుకొండ ఏప్రిల్ 28(ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్రంలో, వినుకొండ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అమలవుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వినుకొండ మండలంలోని కొప్పుకొండ గ్రామానికి చెందిన 80 కుటుంబాల బీసి (యాదవ రాజులు) వారు గురువారం వైయుస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వినుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వీరికి పార్టీ కండువాలు కప్పి వారిని వైయస్సార్ కుటుంబములోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మరియు వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మేము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు వచ్చిన మా బీసి సామాజిక వర్గానికి పదవులలో తగిన న్యాయం చేయలేకపోయాయి. కానీ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా పదవులలో 70% వరకు బీసి సామాజిక వర్గానికి కేటాయించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరియు ఆంధ్రప్రదేశ్ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఇప్పుడే కాక రాబోయే ఎలక్షన్లో కూడా తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యుల లాగ చూసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రదానంగా కొప్పుకొండ గ్రామ అభివృద్ధిని అభినందించారు. కొప్పుకొండ చెరువులపై వచ్చే ఆదాయంతో గ్రామాన్ని ఎంతగానో అభివృద్ధి చేసుకోవచ్చు అన్నారు. అన్యాక్రాంతం అయిన కొప్పుకొండ చెరువులను గ్రామానికి అప్పగించి గ్రామం అభివృద్ధి జరిగేలా చర్యలు చేపట్టానన్నారు. దళారీలు, భూ కబ్జా దారులు కొప్పుకొండ భూముల వైపు చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళల అండగా ఉంటుందని తెలిపారు. పార్టీలోకి చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మండల జడ్ పి టి సి రాజా , మండల యం పి పి పగడాల వెంకటరామిరెడ్డి , కొప్పుకొండ సర్పంచ్ కోలా వీరాంజనేయులు , వినుకొండ మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం బాలి రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహా వృక్షాలను మాయం చేస్తున్న మాయగాళ్ళు





గోకవరం ప్రజాపాలన విలేఖర ఏప్రిల్ 28 :గోకవరం పంచాయితీ పరిధిలోని స్థానిక అరవపేట నందు నారావారి చెరువు సమీపంలోని సుమారు 100 సంవత్సరములు వయసు కలిగిన రెండు భారీ తురాయి చెట్లను గ్రామ పంచాయితీ మరియు ఫారెస్టు వారి అనుమతులు లేకుండా నరికి అమ్మి అక్రమదారులు భారీగా సొమ్ముచేసుకున్నారు. మహావృక్షం నరికిన సమయంలో చెట్టు కొమ్మలు పడి సమీపంలోని అంగన్వాడీ కేంద్రం యొక్క మరుగుదొడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. సదరు విషయం పంచాయితీ ఈవో గారిని వివరణ అడుగగా సమాచారం లేదని వివరణ ఇచ్చారు. ఈ రోజు సదరు విషయంపై భీమ్ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుజన పరిరక్షణ సమితి సభ్యులు ఇజ్జిన కిరణ్ కుమార్ మాల,గునిపే రవిచంద్ర,జక్కల నాగేశ్వరరావు, గునిపే బాలచంద్ర,కోటా వీరబాబు తదితరులు మహావృక్షాలను నరికి సొమ్ముచేసుకున్న వారిని గుర్తించి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుని సొమ్మును పంచాయితీ లో జమ చేయించి గ్రామ పంచాయితీ ఆస్తులను పరిరక్షించమని పిర్యాదు చేసారు. అలాగే పూర్తిగా నేలమట్టం అయిన అంగన్వాడీ కేంద్రం యొక్క మరుగుదొడ్లను త్వరితగతిన పునర్నిర్మాణం జరపాలని కోరారు.

## ఏలూరులో సచివాలయ ఉద్యోగిని అరాచకం



ఏలూరు: ఏలూరులో సచివాలయ ఉద్యోగిని చేసిన అరాచకం వెలుగులోకి వచ్చింది. చెత్తపన్ను కట్టలేదని ఓ మహిళపై పోలీసులకు ఉద్యోగి ప్రత్యూష ఫిర్యాదు చేసింది. పోలీసు కేసు సంగతి తెలిసి బాధితురాలు కొమరి లక్ష్మి బిత్తరపోయింది. ఇంతవరకు జీవితంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్ళలేదని లక్ష్మి వాపోయింది. అయితే ఈ ఘటనపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## సమీక్ష సమావేశం నిర్వహించిన జె.సి హరేంద్ర ప్రసాద్



కావలి ఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి :జిల్లా జాయింట్ కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కావలి డివిజన్ స్థాయిలో సమీక్ష సమావేశాన్ని గురువారం కావలి ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలుశాఖ అధికారులు పాల్గొన్నారు. పంచాయితీల్లో చెత్త నుండి సంపద కేంద్రాల తయారీ నిర్వహణ పై చర్చించడం జరిగింది. ఎన్ .ఆర్.జి పనులపై సమీక్షించారు. వింజమూరు మండలంలో అతి తక్కువ పనిదినాలు ఉండటం వలన అసంతృప్తి చెందారు. ఆయన వెంట ఆర్డిఓ శీనా నాయక్ ,పలుశాఖ అధికారులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన డాక్టర్ ప్రభాకర్ నాయుడు



కావలి ఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి : డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరీయెల్ హాస్పిటల్ లో డాక్టర్ ప్రభాకర్ నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా హాస్పిటల్ ముందు ట్రంక్ రోడ్ దగ్గర ఉచిత, మంచినీరు సరాఫరా చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ వేసవిలో ఎండలు ఉన్నందువలన రోడ్ మీద తిరిగే పాదచారులు, వాహనదారులకు, కొంత ఉపశమనము కలిగించుటకు, ఈ ఛలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చలి వేంద్రం ఈవేసవికాలమంతా కొనసాగుతుంది అని, మొదటిగ మజ్జిగ, సరాఫరా చేసి తదుపరి, పరిశుభ్రమైన మంచి నీరు, సరాఫరా చేస్తామని డాక్టర్ చెప్పారు పై కార్యక్రమంలో దంతవైద్యులు, వినయ్ వినోద్ కుమార్ , స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, ఖాదర్ బాష, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి,, ప్రభాకర్ రావు,, భాను ప్రకాష్, హాస్పిటల్ %ూ=ా% ఆనంద్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో సకల సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూస్తాం: ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు



నందిగామ ఏప్రిల్ 28 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లోని మునగచర్ల, హనుమంతుపాలెం, అనాసాగరం జగనన్న కాలనీ లేఔట్ లు కీ 2కోట్ల, 82లక్షల,55వేల రూపాయల అంచనా వ్యయం తో నిర్మిస్తున్న అప్రోచ్ రోడ్డులకు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు శంకు స్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జగనన్న కాలనీలు సకల సౌకర్యాలతో పేద లం దరికీ అందుబాటులోకి తీసుకురావటం కోసం ప్రభు త్వం కృషి చేస్తుందని,ప్రభుత్వం పెద్ద ఎత్తున పేదలం దరికీ ఇల్లు కార్యక్రమం ద్వారా ఇంటి నిర్మాణాలు త్వ రిత గతిన పూర్తి చేయడం కోసం రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , విద్యుత్ శాఖల అధికా రులు సమన్వయంతో పని చేస్తున్నారనిపేర్కొన్నారు. ప్రజలు అందరూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోని తమకు కేటాయించిన స్థలా లలో గృహ నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ నగర పంచాయతీ కమిష నర్, వైస్ ఛైర్పర్సన్లు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్లు, వై స్సార్సీపీ నాయకులు,%ూజు%,కాంట్రాక్టర్, మున్సిపల్ సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి దొడ్డ మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా అలుగునూరి అమరయ్య నియామకం

**ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయశాఖ**





కారంపూడి.. ఏప్రిల్28... ప్రజాపాలన... ప్రతినిధి..: చింతపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దొడ్డ మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా అలుగునూరి అమరయ్య ను నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది రజక సామాజిక వర్గానికి చెందిన అమరయ్య కు ఈ పదవి ఇవ్వాలని మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి నిర్ణయించి ప్రతిపాదించగా ఈ పదవి ఖరారైంది.ఎంతో చరిత్ర కలిగిన శ్రీ దొడ్డ మల్లేశ్వర స్వామి దేవాలయానికి మొదటిసారి చైర్మన్ గా రజకులకు పిన్నెల్లి సోదరులు కేటాయించారు. చైర్మన్ తో పాటు మరో ఆరుగురు సభ్యులను కూడా నియమించడం జరిగింది తనకు ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి అప్పగించిన మాచర్ల పిన్నెల్లి సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అమరయ్య విలేకరులకు తెలిపారు. అమరయ్య నియామకం పట్ల చింతపల్లి గ్రామ ఎంపీటీసీ తాళ్లపోగు నిర్మల,అచ్యుతరావు, బీసీ నాయకులు సురే చెంచ్చారావు, సూరే మోషేయ్య,ఎస్సీ నాయకులు వెంపోగు రత్నం,పాలేపోగు దాసు,జోసఫ్ తదితర వైసిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## విధి నిర్వహణ లో అలసత్వం వహించవద్దు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: గురువారం స్థానిక ఇన్నీస్ పేట 26, 27 వార్డుల్లోఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దినేష్కుమార్ మాట్లాడుతూ, విధులకు గైర్హాజరై.. నిర్లక్ష్యం గా వ్యవహరించినా శాఖాపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా శానిటరీ ఇన్స్పెక్టర్ కు నుంచి వివరణ కోరడం జరిగిందన్నారు. సమిష్టి బాధ్యతగా నగర పరిశుభ్రత పట్ల తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నా పని పట్ల నిబద్ధత లేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. మస్టర్వివరాలుతెలుసుకుని హాజరు పట్టీని పరిశీలించారు. ఇంటింటికీ చెత్త సేకరణ ఉదయాన్నే ప్రారంభించడం మంచి ఫలితాలు ఇస్తోందని, విధుల్లో మరింత అంకితభావం ఉండాలని సూచించారు. కాలువల్లో సిల్ట్ ను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. చెత్త సేకరణ విషయం లో ప్రతి ఇంటి నుండీ తప్పనిసరిగా జరుగుతోందో లేదో పర్యవేక్షణ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. విధుల పట్ల సూపర్ వైజర్లు, సేకరణ సిబ్బంది నిబద్దత ఉండాలని పేర్కొన్నారు. సకాలంలో చెత్త సేకరణ చేపట్టక పోతే కొందరు గృహ యజమానులు రోడ్ పైనో, కాలువల్లోనో చెత్త వేసే అవకాశం ఉంటుందన్నారు. తన సందర్శన సమయం లో ఎక్కడైనా రోడ్ పక్కన గానీ, మురుగు కాలువ లో గానీ చెత్త పోగై కనిపిస్తే సంబంధించిన కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. పౌరులు కూడా తమవంతు సామాజిక బాధ్యతగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యానికి సహకరించాలని తెలిపారు. ఈ పర్యటనలో ఎమ్ హెచ్ ఓ వినూత్న, శానిటరీ సూపర్ వైజర్ లు శ్రీనివాస్, రామలింగారెడ్డి కమిషనర్ వెంట ఉన్నారు.

## ఫూలే భవన్‌కు స్థలం కేటాయించాలి..

**కలెక్టర్‌కు ఫూలే సామాజిక చైతన్య వేదిక విజ్ఞప్తి**



రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి: రాజమహేంద్రవరంలో ఫూలే భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఫూలే సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో వైసిపి పార్లమెంట్ చీఫ్‌విప్, ఎంపీ మార్గాని భరత్‌రామ్ సమక్షంలో వ్యవస్థాపక అధ్యక్షుడు నయనాల కృష్ణారావు కలెక్టర్ కె.మాధవీలతకు విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు కలెక్టర్‌ను మున్సిపల్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందచేసారు. నగరంలోని గోదావరి గట్టున ఫూలే విగ్రహానికి ఎదురుగా ఉన్న మున్సిపల్ స్థలాన్ని ఫూలే భవన్‌కు కేటాయించి, ఫూలే భవన్ నిర్మిస్తామని గత ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు వాగ్దానం చేసారని, కానీ ఇప్పటివరకు నిర్మాణం జరగలేదని తెలిపారు. ఈనెల 11వ తేదీన జరిగిన ఫూలే జయంతి సభలో ఫూలే భవన్‌కు స్థలం కేటాయించి, భవన నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేసారు. ఫూలే భవన్‌కు స్థల సమీకరణ చేసి నిర్మాణం చేయాల్సిందిగా కలెక్టర్‌ను నయనాల కృష్ణారావు కోరారు. అనంతరం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమీషనర్ కె.దినేష్‌కుమార్‌ను కార్పొరేషన్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో కడియాల గోపాలకృష్ణ, వి.భాస్కర రాజు, రెహమాన్, బి.సాయిరామ్, పుచ్చల రామకృష్ణ, బెజవాడ రంగా, అత్తిలి రాజు, ఎ.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పనిలో పారదర్శకత జవాబు దారీతనం ఇదే జగన్ ప్రభుత్వ తీరు: ఎమ్మెల్యే పేర్ని నాని



మచిలీపట్నం: ఆదర్శవంతమైన అధికార యంత్రాంగం, ప్రతి పనిలో పారదర్శకత.. జవాబుదారీతనం ఇదే జగన్ ప్రభుత్వ తీరు అని, మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి నిత్యం 3 కోట్ల 60 లక్షల లీటర్ల శుద్ధమైన తాగునీటిని వివిధ డివిజన్లకు ఇంతటి వేసవిలోనూ సరఫరా చేయబడుతుందని మాజీ మంత్రివర్యులు, మచిలిపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) పేర్కొన్నారు. గురువారం ఉదయం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35 వ డివిజన్ లోని కొత్త మసీదు పక్క సందు నుంచి రాజుపేట జెండా వరకు ఎల్ ఆకారంలో ఉన్న రహదారిని రహదారిని సిమెంట్ రోడ్డుగా రూపొందించేందుకు రూ. 4.50 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్ల పనులకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్ని నాని మాట్లాడుతూ..చిన్న వ్యాపారస్తులు, శ్రామికజీవులు అత్యధికంగా ఉండే ఈ ప్రాంతంలో సరైన రహదారి సౌకర్యం లేక ఎంతోకాలంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఇక్కడ ప్రజల అవస్థలు వర్ణనాతీతం అన్నారు. పట్టణాభివద్దే లక్ష్యంగా , ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల అవసరాలు ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నామన్నారు..50 డివిజన్లలో పారిశుధ్యం,రోడ్లు, మంచి నీటి సదుపాయం,విద్యుత్, మురుగు కాలువల మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు ఆయన తెలిపారు. కొత్త మసీదు పక్క సందులో ఈ రోడ్డు నిర్మాణం ఆవశ్యకతను తన దృష్టికి తీసుకొచ్చిన 35వ డివిజన్ కార్పొరేటర్ షేక్ అబీదా ఇక్బాలి ను శాసనసభ్యులు పేర్ని నాని ఈ సందర్భంగా అభినందించారు. ఈ సిమెంట్ రోడ్డు శంఖుస్థాపన కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలకసంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ తంటిపూడి కవితా థామస్ నోబుల్, మచిలీపట్నం మాజీ మునిసిపల్ ఛైర్మెన్, వైఎస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ సలార్ దాదా, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ షేక్ ముస్తఫా ( ఆచ్చాబ), నగరపాలకసంస్థ కమీషనర్ జి. చంద్రయ్య, అస్గర్ అలీ, రాంప్రసాద్,మరీదు నాగరాజు, కో ఆప్షన్ మెంబెర్ మట్టా తులసమ్మ, బడే రేవతి భాను,సింగంశెట్టి చందు, శ్రీరామ్ చిన్నా, గుప్తా, చీలి రవీంద్ర స్థానిక పార్టీ నాయకులతో మునిసిపల్ ఎం ఇ త్రినాధ రావు, ఎ ఇ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




కంచికచర్లఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఐ.టి.డి.పి మరియు తెదేపా నాయకులతో కలిసి కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యపా ల్గొని మాట్లాడుతూదేశంలో కార్యకర్తలకు సంక్షేమ ని ధి ఏర్పాటు చేసిన మొదటి పార్టీ తెలుగుదేశం అన్నా రుకేవలం 100 రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకో వడం ద్వారా 2 లక్షల రూపాయల ప్రమాద భీమా అందుతుందనితెలిపారుఆధునిక సాంకేతికతను అంది పుచ్చుకోవడంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముం దు ఉంటుందన్నారుఈ సభ్యత్వ నమోదు వాట్సాప్ ,టెలిగ్రామ్ ద్వారా చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో లో తెదేపా పార్టీ ప్రతినిధులు ప్రజలు తదితరులు పా ల్గొన్నారు.

## బందరు పోర్టుకు సంబంధించి పబ్లిక్ హియరింగ్ కు అన్ని ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా



మచిలీపట్నం: బందరు పోర్టుకు సంబంధించి పబ్లిక్ హియరింగ్ ఈ నెల 29 వ తేదీ ఉదయం 11 గంటలకి జడ్పి సమావేశపు మందిరంలో జరగనుందని అందుకు తగిన ఏర్పాట్లు త్వరితగతిన చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష అధికారులను ఆదేశించారు.గురువారం బందరు మండలం తపసిపూడి గ్రామ పరిధిలో పోర్టు భూములను జిల్లా కలెక్టర్ ఫిజికల్ వెరిఫికేషన్ చేశారు. భూముల సర్వే త్వరగా పూర్తి చేసి భూసేకరణ నియమ నిబంధనల ప్రకారం అంచనా వ్యయం త్వరగా డిపాజిట్ చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశించారు. బందరు పోర్టు అభివద్ధి కోసం వాస్తవంగా ఎంత భూములు అవసరం, ఇప్పటి వరకు సేకరించిన భూముల విస్తీర్ణం, వాటికి చెల్లింపులు, ఇంకా సేకరించాల్సిన భూముల వివరాలు , వాటికి అయ్యే ఖర్చు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.మొదటి ఫేజ్ లో 1730 ఎకరాలలో చేపట్టనున్న పోర్టు పనులు, రోడ్డు , రైల్ కనెక్టవిటీ కోసం అవసరమైన 200 ఎకరాల భూముల భూసేకరణ పురోగతిపై ఆరా తీశారు. ఈ భూములకు సంబంధించి సర్వే సబ్ డివిజన్ రికార్డ్ వారం రోజుల్లో అప్పగించాలని సర్వే ఏ డి ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే కమీషనర్ అఫ్ సర్వే సెటిల్మెంట్ వారు అడిగిన ప సమాచారం పదిరోజులలో పంపాలని సూచించారు. ఆ భూముల ఇప్పటి పరిస్థితులు ఫిజికల్ వెరిఫికేషన్ చేయాల్సివుందన్నారు. అసైన్డ్ భూముల్లో పేదలే ఎక్కువ మంది ఉన్నారనీ, వారికి న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన అనుభవదారులను గుర్తించి న్యాయం చేయాలన్నారు. పోర్టుకు సంబంధించి పెండింగ్ పనులన్నీ కొలిక్కి తేవాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముడా వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఏ డి సర్వే గోపాల రాజా, పోర్టు ఆఫీసర్ ధర్మ శాస్త, మచిలీపట్నం పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విద్యాశంకర్, మారిటైం బోర్డు డి ఎఫ్ ఓ శ్రీనివాస్, తాసిల్దార్ డి సునీల్ బాబు, రైట్స్ సంస్థ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు ఫూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-

13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-

14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-

15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన


సంపాదకీయం

శుక్రవారం 29, ఏప్రిల్ 2022


## మస్క్ పంజరంలో మాటల పిట్ట!

తోక లేని తుర్రుపిట్టకు కొత్త రెక్కలొస్తాయా? ఉన్న రెక్కలు తెగిపోతాయా? సుప్రసిద్ధ అంతర్జాతీయ సామాజిక మాధ్యమ వేదిక ట్విట్టర్‌ను అంతర్జాతీయ వ్యాపారి ఎలాన్ మస్క్ కొనుగోలు చేశారన్న దగ్గర నుంచి అంతటా ఇదే చర్చ. విద్యుత్ కార్ల సంస్థ టెస్లా, అంతరిక్ష పరిశోధనా సంస్థ స్పేస్ ఎక్స్‌ల అధిపతి అయిన మస్క్ ప్రపంచంలోకెల్లా అత్యంత ధనవంతుడు. పరిమితులు లేని భావప్రకటన స్వేచ్ఛ గురించి అదే పనిగా తెగ మాట్లాడుతున్నవాడు. 4400 కోట్ల డాలర్ల (రూ. 3.30లక్షల కోట్ల)కు, అంటే ప్రతి షేరూ దాదాపు 54.2 డాలర్లతో ట్విట్టర్‌ను కొంటున్న మస్క్ తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. అంతర్జాతీయ సాంకేతిక రంగంలోకెల్లా మూడో అతి పెద్ద కొనుగోలు లావాదేవీ ఇదే. ట్విట్టర్‌లో 9.2 శాతం వాటా కొన్నట్టు రెండు వారాల క్రితం బయటపెట్టిన మస్క్ తాజా ఒప్పందంతో సంచలనం రేపారు. పదహారేళ్ళ క్రితం మైక్రో బ్లాగింగ్ సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌గా అమెరికాలో ఏర్పాటైన ట్విట్టర్ ఇప్పుడు 130 కోట్లకు పైగా ఖాతాలతో దానికదే ఓ పెద్ద వ్యవస్థ. ప్రపంచవ్యాప్తంగా అత్యధికులు వాడుతున్న మొబైల్ యాప్‌లలో 6వది ఈ మాటల పుట్టే. 140 పదాల్లోనే భావావేశాలను వ్యక్తీకరించే ఈ వేదిక వినియోగం మన దేశంతో పాటు జపాన్, జర్మనీ, ఉత్తర అమెరికాల్లో ఎక్కువ. ప్రపంచ వ్యాప్తంగా రోజుకు 19.2 కోట్ల మంది దీన్ని వినియోగిస్తారని ఓ లెక్క. సోషల్‌మీడియా వేదికగా కొన్నాళ్ళుగా అనేక వివాదాలు ఎదుర్కొన్నప్పటికీ, ప్రత్యామ్నాయ సమాచార, భావప్రకటన వేదికగా అపరిమిత ప్రభావం చూపిన ఘనత ఈ టీనేజ్ యాప్‌దే! రాగల కొద్ది నెలల్లో మస్క్ కొనుగోలు తతంగమంతా ముగిశాక, ఇప్పటి దాకా సంస్థను నడిపిన బోర్డు రద్దవుతుంది. పబ్లిక్ లిస్టెడ్ కంపెనీ కాస్తా ప్రైవేటుదవుతుంది. మాటల పిట్టను మస్క్ తన ఇంటి చావిట పంజరంలో పెట్టుకున్నట్టవుతుంది. అయితే, మస్క్ సైతం ప్రజాస్వామ్యానికి 'భావప్రకటన స్వేచ్ఛ' పునాది అనే చెబుతున్నారు. జనంలో నమ్మకం పెంచడానికి వీలుగా ట్వీట్ల అల్గారిథమ్‌ను ఓపెన్ సోర్స్ చేయాలనుకుంటున్నాం అంటున్నారు. పెద్ద సంఖ్యలో తనంతట తానే పోస్టులు పంపే ఇంటర్నెట్ ప్రోగ్రామైన 'స్పామ్ బోట్'లకు సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకట్ట వేస్తామన్నారు. అన్నిటికన్నా ముందుగా ట్వీట్లను మార్చుకొని, సరిదిద్దుకొనే వీలూ కల్పించడానికి సమకట్టారు. ఆయన వ్యాపార సామ్రాజ్య ప్రయోజనాలకు భంగం కలగనంత వరకు ఇలాంటి మార్పుల్లో ఏవైనా కార్యరూపం ధరించనూ వచ్చు. తీరా వాటికే దెబ్బ తగిలే పరిస్థితి వస్తే, ఇంత లావు మాటలకూ కట్టుబడడం అంతటి వ్యాపారవేత్తకు సాధ్యమేనా అన్నదే నిపుణుల అనుమానం. పైపెచ్చు, ఇన్ని కబుర్లు చెబుతున్న ఈ పెద్ద మనిషి కొన్నేళ్ళుగా తన వ్యాపార ప్రచారానికీ, విమర్శకులను బ్లాక్ చేసి వేధించడానికీ ఇదే ట్విట్టర్‌ను వాడుకున్నారనీ ఆరోపణలున్నాయి. ఆ మాటకొస్తే, ఇటీవల కొన్నేళ్ళుగా ట్విట్టర్ ఆరోగ్యకరమైన సంభాషణలకు మించి విద్వేష వ్యాఖ్యలకూ, హింసా ప్రేరేపణకూ వేదికగా నిలుస్తున్న సందర్భాలూ కొల్లలు. సమస్యాత్మకమైన దంటూ ముద్ర వేయడంలోనూ ట్విట్టర్ ఓ నిలకడ పాటించకపోవడమూ చూశాం. రాజకీయ భావజాలాన్ని బట్టి 'భావప్రకటన స్వేచ్ఛ' ఒక్కొక్కరికీ ఒక్కో విధంగా మారిపోతున్న వర్తమాన పరిస్థితుల్లో ఇక మస్క్ వేసే ప్రతి అడుగూ ఆసక్తికరమే! 8 కోట్ల మంది ఫాలోయర్లున్న ట్విట్టర్ ఖాతాదారుగా కాక, ఆ సంస్థకే పూర్తి యజమానిగా ఆయన అంతే స్వేచ్ఛను ఇస్తారా? వ్యాపారంలో పెట్టిన డబ్బులకు లాభాలు రాబట్టుకోవడమే పెట్టుబడిదారు ధ్యేయం. మన ఊరి ఎల్లయ్య అయినా, మరో దేశపు మస్క్ అయినా అదే కథ. వ్యాపార ప్రయోజనాలున్నవారు ఎంత గొప్పగా మాటలు చెప్పినా, హక్కుల కోసం నిలబడతారనీ, కలబడతారనీ అనుకోవడం వట్టి ఆదర్శమే. ట్విట్టర్‌ను కొన్న ఎలాన్ మస్క్‌ను సైతం దీనికి భిన్నంగా ఊహించలేకపోతున్నది అందుకే. ప్రస్తుత సీఈఓ పరాగ్ అగర్వాల్ సైతం భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉందని తోటి ఉద్యోగుల అనడం, భవిష్యత్తులో ఈ వేదిక ఏ దిశగా పయనిస్తుందో తనకే తెలియదని వ్యాఖ్యానించడం గమనార్హం. కలలు నిజం చేసుకోవడానికి ఎన్నో ఏళ్ళు కష్టపడి, చెప్పిన గడువుకు సరుకులు పంపడం కోసం ఫ్యాక్టరీ నేల మీద పడుకొని, టెస్లాను సక్సెస్ చేసి, అనేకసార్లు దివాళా తీసే పరిస్థితి వెళ్ళినా ఇవాళ ప్రపంచ కుబేరుడిగా అవతరించిన మస్క్ సామర్థ్యాన్ని శంకించలేం. కాకపోతే, ఒకటే చింత. ఆశయాలే ఊపిరిగా సాగిన జాతీయోద్యమ కాలం నుంచి సాంప్రదాయిక మీడియాలో సింహ భాగానిది స్వతంత్ర ప్రతిపత్తి. కారణాలు ఏమైనా, కాలగతిలో ప్రైవేటు, పెట్టుబడిదారీ అనుకూల వర్గాల చేతుల్లోకి వెళ్ళిపోతూ వచ్చింది. అలాంటి సందర్భంలో పెరిగిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆసరాగా సోషల్ మీడియా ప్రత్యామ్నాయంగా ఆశలు రేపింది. కొన్ని సందర్భాల్లో దుష్ప్రచారంతో దుర్వినియోగం అవుతున్నా, నాణేనికి రెండో కోణం చూపడానికీ, వినపడని గొంతులకు వాణిగా మారడానికీ సామాజిక మాధ్యమ వేదికలే ప్రధాన వాహికలైన పరిస్థితీ చూశాం. ఇప్పుడు పెరుగుతున్న పెట్టుబడులు, భారీ కొనుగోళ్ళతో ఫేస్‌బుక్, ట్విట్టర్ లాంటి పాపులర్ సోషల్ మీడియా వేదికలు గుత్తాధిపత్యంలోకి చేరుతున్నాయి. మస్క్ చేతిలో ట్విట్టర్ పిట్ట ఆ ట్రెండ్‌కు మరో బలమైన సూచిక. రాజ్యాంగబద్ధమైన 'సముచిత నిర్బంధాల' విషయంలో భారత ప్రభుత్వంతో, న్యాయవ్యవస్థతో సంఘర్షించిన సాంకేతిక దిగ్గజం ఇకపై 'ట్విట్టర్ 2.0'గా ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

## కుదేలవుతున్న సాగును చక్కదిద్దేదెలా?



అమృతోత్సవ భారత చరిత్రలో, ఒక్కసారి వెనుదిరిగి చూసుకుంటే, మన వ్యవసాయ రంగంలో ఎన్ని మెరుపులు ఉన్నాయో అన్నే చీకట్లు ముసిరి ఉన్నాయి. సాగు పద్ధతులు, మేల్కైన వంగడాలు, నూతన సాంకేతిక ఆవిష్కరణలపరంగా ఎంత అభివృద్ధి సాధించామో, రైతు ఆత్మహత్యలు, గిట్టుబాటుకాని ధరలు, నిస్సారమ్కైన నేలల విషయంలో అంతే వెనుకబాటుతనం కనిపిస్తుంది. మొత్తంగా సాగు ప్రస్థానాన్ని సమీక్షించుకుంటే మిశ్రమ ఫలితాలే గోచరిస్తాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో వ్యవసాయ వృద్ధిరేటు చాలా తక్కువగా ఉండేది. పంటల దిగుబడి కూడా అంతంత మాత్రమే. అప్పట్లో తిండి గింజల కోసం ఇతర దేశాల మీద ఆధారపడవలసి వచ్చేది. అనంతర కాలంలో వ్యవసాయ రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత, భూ సంస్కరణలు, సహకార వ్యవస్థ ద్వారా ఋణ పరపతి పెంపు, హరిత విప్లవం, భారీ నీటిపారుదల రంగ ప్రాజెక్టుల నిర్మాణం, పంచవర్ష ప్రణాళికల్లో వ్యవసాయ రంగానికి నిధుల సహకారం వంటివి ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మన దేశం స్వయం సమృద్ధి సాధించేలా చేశాయి. బంగారానికి తావి అద్దినట్లు... మన దేశంలో అన్ని రకాల పంటల సాగుకి అనుకూలమ్కైన వైవిధ్యమ్కైన నేలలు ఉండడం, సుమారు 20కోట్ల హెక్టార్లలో విభిన్న పంటలు సాగవడం, 45శాతం సాగు భూమికి నీటి వసతి ఉండడంవల్ల మనం అనేక పంటల ఉత్పత్తిలో ముందంజలో ఉన్నాం. సుగంధ ద్రవ్యాలు, జనుము, జీడిపప్పు, మామిడి, అరటి, సపోట, దానిమ్మ, పశుసంపద, కోళ్ల పెంపకం, పాల ఉత్పత్తిలో మనది ప్రథమ స్థానం. వరి, గోధుమ, చెరకు, వేరుశనగ, వంకాయ, క్యాబేజీ, క్యాలీ ఫ్లవర్, ఉల్లి ఉత్పత్తుల్లో రెండో స్థానంలో ఉన్నాం, టమోట, బంగాళదుంప ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉన్నాం. ఉపాధిపరంగా చైనా, అమెరికా తరవాత మూడో అతిపెద్ద జీవనోపాధి అందించే దేశం మనదే. ముఖ్యంగా మన దేశం వ్యవసాయ పరిశోధన, నూతన సాంకేతిక విజ్ఞానంలో అద్భుత విజయాలు నమోదు చేసింది. ఆహారం రంగంలో పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక సౌకర్యాలే నిచ్చెనగా స్వయంసమృద్ధి దశని దాటి ఈనాడు 135కోట్ల జనాభాకి 30కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేస్తూ మిగులును ఎగుమతి చేస్తోంది. అలాగే ఆధునిక సాగు పద్ధతులు అందిపుచ్చుకొని రైతులు ముందడుగు వేస్తున్నారు. అందుబాటులోకి వస్తున్న సరికొత్త యంత్రాలు, పరికరాలను ఉపయోగిస్తూ సూక్ష్మ సేద్యం ద్వారా నీటిని ఆదా చేసి నూతన పంటలు సాగు చేస్తూ దేశాన్ని సాగులో అగ్ర పథాన నిలుపుతున్నారు. ఇలా ఎన్నెన్నో ఘనతలు సాధించిన మన వ్యవసాయరంగం నేడు సంక్షోభాగ్నుల్లో చిక్కుకుంది. దశాబ్దాలుగా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నా ప్రధాన పంటల ఉత్పత్తి, ఉత్పాదకత పెరగడం లేదు. పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయలు తదితర పంటల విత్తనోత్పత్తిలో ప్రైవేటు కంపెనీలదే గుత్తాధిపత్యం. ఆహార ధాన్యాల విషయంలో స్వావలంబన సాధించిన మనం... అపరాలు, నూనె గింజల పంటల్లో కనీస ఉత్పత్తిని అందుకోలేకపోతున్నాం. కందిపప్పు, పామాయిల్ వంటి ఉత్పత్తుల కోసం ఏటా వేల కోట్లు విదేశాలకు ధారపోస్తున్నాం. దిగుబడి పెంచుకునే సలహాలు, సూచనలు, యంత్రీకరణ సహకారం అందరి రైతులకు అందడం లేదు. ముఖ్యంగా నిరంతర పరిశోధనలు, నిర్విరామ కృషితో సేద్యాన్ని సులభతరం చేసే నూతన యంత్రాలు అందుబాటులోకి వచ్చినా, సరికొత్త విత్తన రకాలు వాడుకలోకి వచ్చినా, విస్తరణ సేవా లోపాలతో పొలం వరకు అవి చేరడం లేదు. పంటలు కీలక దశలో ఉన్నప్పుడు చీడపీడలు, తెగుళ్లు, వైరస్‌ల బారినపడిన వేళ నివారణోపాయాలు చెప్పేవారు లేక కర్షకులు దిగుబడులు కోల్పోతున్నారు. గోరుచుట్టుపై రోకటిపోటులా ఏటికేడు సాగు ఖర్చులు, ప్రకృతి విపత్తుల ముప్పు పెరుగుతోంది. ఏటేటా ఎరువుల భారం అధికమవుతోంది. ఏటా సగటున 90వేల కోట్ల రూపాయలు ఎరువుల పద్దు కింద ఖర్చైపోతున్నాయి. ఇన్ని వేల కోట్లు ఖర్చు చేసి వ్యయం చేస్తున్నా, ఆశించిన దిగుబడులు రాకపోగా ఆరోగ్యవంతమ్కైన నేలలు నిస్సార భూములుగా మారిపోతూ వాతావరణం కలుషితమైపోతుంది. ఇలా మన దేశంలో రెండున్నర కోట్ల హెక్టార్లలోని నేలలు దెబ్బతిన్నాయి. పుండుమీద కారంలా నింగినంటుతున్న డీజిల్ ధరలతో దుక్కి దున్నకం, పంట కోత, నూర్పిడి ఖర్చులు పెరిగిపోతున్నాయి. ఋతువులు గతి తప్పి, పంట కాలాలు మారిపోయి వైపరీత్యాలకు ఎదురీది చేస్తున్న సాగులో, తెగుళ్ల బెడద పెరిగి ఏడాదికో కొత్త రోగం రైతుల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. వీటి నియంత్రణ కోసం రైతులు విచ్చలవిడిగా పురుగు మందులు వాడుతున్నారు. ఇలా అవసరానికి మించి పిచికారీ చేస్తున్న రసాయన క్రిమిసంహారకాలతో పంటల్లో పోషకాలు తగ్గిపోవడమే కాకుండా ఆ విష అవశేషాల ఆహారం తింటున్న ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. ఇక కూలీల కొరత అయితే తారస్థాయికి చేరింది. కూలీలు దొరికినా అధికంగా డిమాండ్ చేస్తున్నారు. సహస్ర సమస్యల మధ్య ఆరుగాలం కష్టిస్తున్న రైతులకి చివరికి అప్పులే యమపాశాలవుతున్నాయి. వ్యవసాయ రంగంమీద ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన ఎన్నో అనుబంధ పరిశ్రమలు లాభాల్లో పయనిస్తుంటే... కాడిని నమ్ముకున్న పాపానికి కర్షకులు నష్టాలతో చితికిపోతున్నారు. వరుస నష్టాలు, ఎదురుదెబ్బలతో ఋణాల ఊబి నుంచి బయటపడే మార్గం లేక గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రాణ త్యాగాలకు సిద్ధపడుతున్నారు. ఇలా గత రెండున్నర దశాబ్దాల్లో 3.5 లక్షల మంది రైతులు ఆత్మ బలిదానం చేశారు. వ్యవసాయాన్ని కరతలామలకంగా చేసిన రైతులే కాడిని వదిలేస్తుంటే యువకులు సేద్యమంటే భయపడుతున్నారు. మొత్తంగా సాగు ఏమాత్రం ఆశాజనకంగా లేదు. వ్యవసాయం కంటే కూలి చేసుకోవడం మేలనే భావన రైతుల్లో బలపడుతోంది. దేశంలో వందకి పైగా పంటలు పండిస్తుంటే మద్దతు ధరలు అందుతోంది పాతిక పంటలకే. అది కూడా సాగు ఖర్చులతో సంబంధం లేకుండా కంటి తుడుపుగా ధరలు ప్రకటిస్తున్నారు. ఫలితంగా తాను పండించిన పంటకి ధర నిర్ణయించలేని రైతులు ఈ అరకొర మద్దతు ధరలతో కనీసం పెట్టుబడి చేతికందక అప్పుల్లోనే మగ్గిపోతున్నారు. పండించిన పంటని సర్కారు కొనుగోలు చేస్తుందన్న గ్యారంటీ లేక చివరికి వ్యాపారులు, దళారులే దిక్కవుతున్నారు. వారేమో ఆడిందే ఆటగా ధర నిర్ణయిస్తూ రైతులని నిలువు దోపిడీ చేస్తున్నారు. మూలిగే నక్కపై తాటిపండులా నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, నాసిరకం పురుగు మందులు రైతులను ముంచుతున్నాయి. ఎన్ని ప్రభుత్వాలు మారినా అన్నదాతలకి ఆదాయ భరోసా మాత్రం కల్పించలేకపోతున్నాయి. ఇప్పటికైనా సాగు రంగ సంక్షోభాల్ని నివారించడానికి సమగ్ర విధానాలు రూపుదాల్చాలి. హేతుబద్ధంగా బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. రైతుల సంఖ్య, అవసరాలకి అనుగుణంగా వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్యుల నియామకాలు జరగాలి. ప్రస్తుతం 41శాతం మంది రైతులకే అందుతున్న సాంకేతిక, విస్తరణ సేవలు 90శాతానికి అందితే పంటల దిగుబడి పెరుగుతుంది. దేశమంతటా ఎదుర్కొంటున్న కూలీల కొరతకి పరిష్కారంగా ఉపాధి హామీ పథకాన్ని సాగుకి అనుసంధానించాలి. రైతులు పంటలు పండిస్తోంది దేశంకోసమే కాబట్టి పంట నూర్పిళ్ల ఖర్చు ప్రభుత్వాలే భరించాలి. ఇందుకు అవసరమ్కైన యంత్రాలను ప్రతి గ్రామానికి సమకూర్చాలి. ఇక పంచభూతాల కాలుష్యం, భూసార క్షీణత, పర్యావరణ వినాశనానికి హేతువుగా నిలుస్తున్న రసాయన ఎరువులు%--%పురుగుమందుల వినియోగం తగ్గించి సేంద్రియ, ప్రకృతి సేద్యానికి పెద్దపీట వేయాలి. ప్రాంతీయ అవసరాలు, గిరాకీ ఆధారంగా పంటల సాగుని ప్రోత్సహించి ప్రతి పంటని గిట్టుబాటు ధరకి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. ఇవన్నీ సాకారమ్కైన నాడు మన సేద్యానికి పూర్వవైభవం వస్తుంది.

## ప్రతాపరుద్రుడి 'మరణ రహస్యం'

కాకతీయ వంశంలో చివరి రాజుగా భావిస్తున్న ప్రతాప రుద్రుడు మాలిక్ కాఫర్ వరుస దండయాత్రల తర్వాత, ఒక నమ్మక ద్రోహం వల్ల ఓటమి చెందాడు. మాలిక్ కాఫర్ దండయాత్ర అనంతరం ఢిల్లీ సుల్తానులకు కప్పం చెల్లించడానికి ప్రతాప రుద్రుడు అంగీకరించాడు. ఇందులో భాగంగా పదివేల గుర్రాలను, ఏనుగులను, అపారమైన ధనరాసులు మాలిక్ కాఫర్‌కు బహూకరించాడు. వీటితో పాటు కోహినూర్ వజ్రాన్ని కూడా ఇచ్చాడట. రాజ్యం మొత్తం సంక్షోభంలో ఉన్నా ఎంతో నేర్పుతో 1322వ సంవత్సరం వరకు తన ఓరుగల్లు రాజ్యాన్ని పాలిస్తూ వచ్చాడు. అయితే, ఢిల్లీలో రాజ్యాల మార్పిడితో తిరిగి ఉలుఘ్ ఖాన్ దండయాత్రలో పరాజయం పొందిన తర్వాత కాకతీయ వంశం దాదాపుగా అంతమైంది. ఈ సందర్భంగా రాజకుమారులందరూ పారిపోగా- ప్రతాపరుద్రుడు తన మంత్రివర్గ సభ్యుడైన కన్నయ్యతో సహా బందీ అయ్యాడు. వీరిని ఢిల్లీలోని సుల్తాన్ గయాసొద్దీన్ తుగ్లక్ దర్బారులో ప్రవేశపెట్టారు. అయితే, ప్రతాపరుద్రుడిని సుల్తాన్ గౌరవ భావంతోనే చూసి తన వద్దనే రెండేళ్ల పాటు తగు మర్యాదలతో ఉంచుకున్నాడు. ప్రతాప రుద్రుడు తిరిగి వరంగల్లుకు వెళ్లాలనే అభిలాషను వ్యక్తపరిస్తే, సుల్తాన్ అంగీకరించి మర్యాదపూర్వకంగా సాగనంపాడు. దీనితో, ప్రతాపరుద్రుడు స్వదేశానికి తిరిగివచ్చి, అజ్ఞాత జీవితాన్ని గడిపి, ప్రస్తుత మంథనిలో తుదిశ్వాస విడిచాడట. ఈ విషయాలను అహ్మద్ అబ్దుల్ అజీజ్, అహమ్మద్ సుల్తాన్‌లనే చరిత్రకారులు తమ పరిశోధన గ్రంథమైన 'ఖాజినా- ఏ- తారీఖ్'లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఢిల్లీ సుల్తానులు ప్రతాపరుద్రుడిని బందీగా తీసుకుపోతున్న క్రమంలో 1330లో ప్రతాపరుద్రుడు నర్మదా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు మరికొందరు చరిత్రకారులు పేర్కొన్నారు. ఇప్పటికీ, మెజారిటీ చరిత్రకారులు ప్రతాపరుద్రుడు నర్మదా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడనే నమ్ముతున్నారు. అయితే, మహోన్నత వ్యక్తిత్వం, పాలనాదక్షుడైన ప్రతాపరుద్రుడు పిరికితనంతో ఆత్మహత్య చేసుకునే వ్యక్తిగల రాజుగా మనం ఆశించవచ్చా అనేది ఒక చర్చ. మరికొందరు చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం- ఘియాజుద్దీన్ తుగ్లక్ తన కొడుకు ఉలుఘా?న్‌ను వరంగల్లుపై దండయాత్రకు పంపాడు. ఈ దండయాత్రలో ప్రతాపరుద్రుడు, కటకపాలుడు, గన్నమనాయుడితో పాటు అనేకమంది సేనానులు బందీలయ్యారు. ప్రతాపరుద్రుడిని బంధించిన ఉలుఘ్‌ఖాన్, అతన్ని వరంగల్లులోనే ఉంచితే ప్రమాదమని భావించి, విశ్వాసపాత్రులైన ఖాదిర్‌ఖాన్, ఖ్వాజా హాజీలకు ఆయన్ను ఢిల్లీకి తరలించే బాధ్యతను అప్పగించాడు. ప్రతాపరుద్రుడు ఈ మార్గమధ్యంలోనే కన్నుమూశాడని ముస్లిం చరిత్రకారుడు షాంసి సిరాజ్ అఫీఫ్ తెలిపారు. అయితే ఎలా మరణించాడో విపులంగా వివరించలేదు. సుల్తాను సైన్యం ప్రతాపరుద్రుని ఢిల్లీ తీసుకువెళుతుండగా మార్గమధ్యన సోమోద్భవ (నర్మదా నది) తీరంలో ఆయన కన్నుమూశాడని ముసునూరి ప్రోలయ నాయకుని క్రీ.శ.1330 విలసదానపత్రం పేర్కొంది. ప్రతాపరుద్రుడు సహజ మరణం చెందలేదని స్వచ్ఛందంగానే



భగవదైక్యం చెందాడని క్రీ.శ.1423లో రెడ్డిరాణి వేయించిన అనితల్లి కలువచేరు తామ్రశాసనంలో ఉంది. దీనిని బట్టి ప్రతాపరుద్రుడు ఆత్మహత్య చేసుకోవటమో లేదా అతని కోరిక మేరకు సహచరులెవరైనా చంపటమో జరిగి ఉంటుందని కొందరు చరిత్రకారులు తగు ఆధారాలతో వివరిస్తున్నారు. ఇవిలా ఉండగా, వరంగల్లుకు చెందిన చరిత్రకారులు డా. నాగభూషణం అందించిన సమాచారం ప్రకారం, తుగ్లక్ సేనాధిపతి ఉలుఘ్‌ఖాన్ ప్రతాపరుద్రుడిని బంధించి ఢిల్లీ మార్గంలో వెళ్తూ, ప్రస్తుత ఏటూరు నాగారం నుంచి భూపాలపట్నం మార్గంలో సోమనూరు అనే ప్రాంతంలో స్వల్ప బసకై ఆగారట. ఈ సోమనూరు అనే ప్రాంతం అద్భుతమైన సుందర ప్రదేశం. ఇక్కడ ఇంద్రావతీ నదీ జలాలు అత్యంత తేటగా స్వచ్ఛంగా ఉండి అందులో సూది ఉన్నా కనిపించేదట. ఈ సంగమ ప్రాంతంలో గోదావరీ నదీ ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ నదిలోనే దూకి ప్రతాపరుద్రుడు తప్పించుకున్నాడని ఒక అభిప్రాయం. ఆ తర్వాత ప్రతాప రుద్రుడు తిరిగి ఓరుగల్లుకు రాకుండా ఇక్కడే గిరిజనుల మధ్య నివసించాడని పేర్కొన్నారు. ఇప్పటికీ ఛత్తీస్‌గఢ్‌లోని ఈ ప్రాంతంలోని కొందరు గిరిజనులు ప్రతాపరుద్రుడు తమవాడని అంటారు. ఇక్కడ ప్రతాపరుద్రుడు తనకు వచ్చిన రసవాద విద్యతో స్వర్ణం తయారు చేసేవాడట. ఈ క్రమంలోనే ఇంద్రావతీ నదీ జలాలు బంగారం రంగులో లేత పసుపులో ఉంటాయంటారు. ప్రతాపరుద్రుడి చివరి రోజులపై ఉన్న ఈ మూడు వాదనలపై మరింత లోతుగా చరిత్రకారులు అధ్యయనం చేయాల్సి ఉంది.

# బాల్య వివాహ నిరోధక చట్టంపై విస్తృత అవగాహన అవసరం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎ.పద్మ



మచిలీపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : బాల్య వివాహ నిరోధక చట్టంపై సమాజంలో విస్తృత అవగాహన అవసరం అని జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ సెక్రటరీ ఎ. పద్మ అన్నారు. గురువారం ఉదయం గాడెల్లీ కళ్యాణ మండపంలో చైల్డ్ అండ్ ఉమెన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వం బాల్య వివాహల నిరోధానికి 1929, 2006 సంవత్సరాలలో చట్టాలను రూపొందించారని, ఈ చట్టప్రకారం స్త్రీకి 18 సంవత్సరాలు, పురుషుడుకి 21 సంవత్సరాలు వయసు్సు నిండాకే వివాహం చేసుకోవడానికి చట్టం అంగీకరిస్తుందన్నారు. అంతకన్న తక్కువ వయస్సు కలిగిన స్త్రీ, పురుషులు వివాహం చేసుకుంటే అది చట్ట విరుద్ధమని దీనిని అతిక్రమించిన వారికి 2 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. లక్ష జరిమాన విధించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రుల నిరక్షరాస్యత, పేదరికం, ఆడపిల్లల భారందించుకోవాలనే ఆలోచన విధానం వల్లే బాల్య వివాహాలు పెరుగుతున్నాయన్నారు. వివాహ వయస్సు రాకుండానే శారీరకంగా, మానసికంగా వృద్ధి చెందకుండా పిల్లలకువివాహాలు చేయడం ద్వారా తల్లితో పాటు పుట్టబోయే సంతానానికి ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. చట్టవిరుద్ధంగా జరిగే ఇలాంటి బాల్య వివాహాలనిషేదానికి ప్రతి ఒక్కరూ కృషి చేయలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువు ద్వారానేసమాజంలో బాల్య వివాహాల దురాచారాన్ని తరిమికొట్టగల మన్నారు. గతంలో కన్నప్రస్తుత తరుణంలో బాల్య వివాహాలను అడ్డుకోవడానికి పాలన పరంగా ఎన్నో మార్పులు వచ్చాయన్నారు. గ్రామాల్లో వాలంటీర్లు, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది సహకారం బాల్య వివాహాల నిరోధానికి మంచి మార్గం అన్నారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల సిడబ్ల్యూసి ఛైర్ పర్సన్ సువార్త మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించడానికి కేవలం అధికారులే కాకుండా సామాన్య పౌరుల కనీస బాధ్యతని అన్నారు. బాల్య వివాహం జరుగకముందే సంబంధిత అధికారుల సమాచారం అదించడం ద్వారా బాల్య వివాహాన్ని నిరోధించవచ్చాన్నారు. ఆర్ డివో ఐ.కిశోర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధానికి మండల స్థాయిలో తహసిల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్ డివోలు, జిల్లా స్థాయిలో కలెక్టర్లు పర్యవేక్ష లుగాఉంటారన్నారు. గ్రామాల్లో చదువుకుంటున్న ప్రతి విద్యార్థిని దగ్గర మహిళ పోలీసులఫోన్ నెంబర్లు ఉండడం ద్వారా సమాచారాన్ని తెలియజేయడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమాధి కారి ఫణి, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సువర్ణ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ పౌండేషన్ సభ్యులు ఫ్రాన్సిస్ తంబి, డిసివోజాన్సన్, బెరాకా మినిస్ట్రీస్ అధి నేత కిరన్ పాల్, క్రాసా సభ్యులు ఏసుపాదం, అన్ని మండలాల తహసిల్దార్లు, పోలీసులు, మహిళ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ ఏప్రిల్ 28 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం పరిధిలోని అనాసాగరం 1వార్డు వైస్సార్సీపీ కార్యకర్త కొచ్చర రవి సోదరుడి కుమారుని వివాహానికి ఎమ్మె ల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి, వారి కుటుంబ స భ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్య క్ర మంలో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం: నకరి కంటి విశ్వేశ్వరరావు

నందిగామ ఏప్రిల్ 28 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లోని వేంచేసి ఉన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నం దు బ్రహ్మోత్సవాలుఈ నెల 29 నుంచి ప్రారంభమ వుతాయని ఆలయ కమిటీ అధ్యక్షులు విశ్వేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 2సోమవారం ఉ దయం ఎనిమిది గంటలకు ఎదుర్కోలు ఉత్సవం తో స్వామివారి కళ్యాణ ఉత్సవాలు ప్రారంభమగును మరియు అదే రోజు కళ్యాణం అనంతరంమధ్యాహ్నం 12 గంటలకు అన్నప్రసాద వితరణ జరుగును.కావున భక్తులందరూ విచ్చేసి స్వామివారి కల్యాణాన్ని తిల కించి ,స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామి వారి కృప కి పాత్రులుకావలసినది గా కోరుచున్నా మని ఆలయ కమిటీ అధ్యక్షులు నకరికంటి విశ్వే శ్వరరావు మరియు కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటన లో తెలిపారు.

## తాగునీటి చలివేంద్రం ప్రారంభించిన మాచర్ల ఎమ్మెల్యే



కారంపూడి..ఏప్రిల్28...ప్రజాపాలన... ప్రతినిధి.:స్థానిక బస్టాండ్ సెంటర్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరు మంచినీటి కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు అన్నారు అనంతరం పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారద శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు వెలుగురి శేషారావు అమర్ అమరయ్య శేఖర్ లింగప్ప వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీల అభ్యున్నతి వైఎస్సార్ సీపీతోనే సాధ్యం



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : మైనార్టీల అభ్యున్నతి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. లెనిన్ సెంటర్లోని నాగసాయిబాబా మందిరం నందు ముస్లిం సోదరసోదరీమణులకు నిర్వహించిన తోఫా పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పవిత్ర రంజాన్ పండుగను ముస్లిం సోదరసోదరీమణులు సంతోషంగా, సమానంగా జరుపుకోవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. గత ప్రభుత్వాలు ముస్లింలను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నాయని విమర్శించారు. కానీ మైనార్టీల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దివంగత మహానేత వైఎస్సార్ 4 శాతం రిజర్వేషన్ తో ముస్లింలను ఉన్నత స్థానాల్లో కూర్చోబెడితే ఆయన వారసుడిగా సీఎం జగన్మోహన్ రెడ్డి అంతకు మించి సంక్షేమాభివృద్ధిని అందిస్తున్నారన్నారు. అనంతరం 300 మంది ముస్లిం సోదరీమణులకు నిత్యావసరాలు, చీరలను పంచిపెట్టారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు సుధా స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ శర్వాణీ మూర్తి, నాయకులు ఒగ్గువిక్కీ, చల్లా సుధాకర్, యర్రంశెట్టి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ తవ్వకాలతో కొండలను పిండి చేస్తున్న అధికార పార్టీ నాయకులు:మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ ఏప్రిల్ 28 ఇది ప్రజా పాలన ప్రతినిధి రా ఘువాపురం లోని గ్రావెల్ తవ్వకాలపై స్పందిస్తూ మా జీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఒక పత్రికా ప్రకటన వి డుదల చేశారు ఈ ప్రకటనలో ఆమె మాట్లాడుతూ రాఘువాపురం కొండ నుండి అనుమతి లేకుండా య థే చ్ఛగా అక్రమ గ్రావెల్ తవ్వకాలు చేస్తుంటే అధికా రు లు కళ్ళు మూసుకొని ఉన్నారా? అని ప్రశ్నించారుఅ ధికార పార్టీ నాయకుల ధనదాహానికి గట్లు,కొండలు సైతం హడలెత్తే పరిస్థితి ఉత్పన్నమైంది అన్నారుగురువారం నాడు ఉదయం అక్రమ గ్రావెల్ తవ్వకా లతో ప్రొక్లైన్ డ్రైవర్ కి తీవ్ర గాయాలవ్వడం అధికార పార్టీ నాయకుల అక్రమ గ్రావెల్ త్రవ్వకాలకు ప్రత్యక్ష నిదర్శనం అని దుయ్యబట్టారు.అక్రమ గ్రావెల్ తవ్వ కాల్లో అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ఈ ఘటన జరిగిందన్నారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదు ప్రభుత్వ అధికారులు ఇలానే వ్యవహరిస్తే భవి ష్యత్తులో తప్పక తగిన మూల్యం చెల్లించుకుంటారనిజోస్యం పలికారు అక్రమ గ్రావెల్ త్రవ్వకాలపై జిల్లా అ ధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆకాశాన్ని అంటుతున్న మామిడి పండ్ల ధరలు



మచిలీపట్నం :గురువారం స్థానిక కోనేరు సెంటర్ వేసవి కాలం కాలానుగుణమైన పండ్ల లో మామిడి పండు ఒకటి మామిడి పండ్లను చిన్నపిల్లల దగ్గర నుంచి ముసలి వాళ్ళ వరకూ అందరూ ఇష్టంగా తింటారు ఇప్పుడు ఈ మామిడిపండ్లు కొనాలంటే ధరలు ఆకాశాన్నంటుతున్నాయి సామాన్య ప్రజల కు అందుబాటు లో లేని విధంగా అధిక రేట్లకు దళారులు విక్రయిస్తున్నారు మచిలీపట్నానికి మామిడి పండ్లు చుట్టుపక్కల గ్రామాల నుండి అవనిగడ్డ, మోపిదేవి, నూజివీడు, బంటుమిల్లి కృష్ణా జిల్లాలో గ్రామీణ ప్రాంతాల నుంచి బందరు వస్తాయి అదే విధంగా ఇతర దేశాలకు కృష్ణాజిల్లా నుంచి ఎగుమతి అవుతాయి కానీ ఇపుడు మామిడి పండ్ల వ్యాపారం రైతుల నుండి దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు కృష్ణాజిల్లాలో పండించిన నాణ్యమైన మామిడి పండ్లను ఇతర రాష్ట్రాలలో కార్పొరేట్ కంపెనీ లకు ఇతర దేశాలకు విక్రయిస్తున్నారు అవి తిరిగి మనకు కృత్రిమ రసాయనాలతో కలిసి సంవత్సరం పొడవునా నిల్వ ఉండే విధంగా బాటిల్ రూపంలోనూ వివిధ రూపాలను అందుబాటులో ఉంటున్నాయి మిగిలిపోయిన నాసిరకమైన పండ్లను హానికరమైన రసాయనాల తో మగ్గ పెట్టి మాత్రమే మచిలీపట్నంలో అత్యధిక ధరలకి అమ్ముతున్నారు అధిక రేటు పెట్టి వినియోగదారులు కొనుగోలు చేసిన కృత్రిమ రసాయనాలతో పండించడం వల్ల అవి అనారోగ్య సమస్యలు కలుగుతున్నాయి అని ప్రజలు వాపోతున్నారు కొనబోతే కొరివి లా ఉండే ధరలు సామాన్య ప్రజలు మామిడిపండ్ల తినాలనే కోరికను అనుచుకోవాల్సి వచ్చే విధంగా ఉండటం శోచనీయం ఇకనైనా ప్రభుత్వం దళారుల పై దృష్టి పెట్టి అధిక ధరలకు విక్రయించకుండా సామాన్య ప్రజలకు అందుబాటులో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## నాడు దండగ అన్న వ్యవసాయం నేడు జగనన్న ప్రభుత్వంలో పండగైంది: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట ఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి: శనగ పాడు గ్రామంలో సుమారు 24.75 లక్షల వ్యయంతో నిర్మించబోయే సహకార సంఘం నూతన భవన శం కుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ సామినేని ఉదయభానుపాల్గొన్నారుఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , రైతుల సంక్షేమం -అభివృద్ధి కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అ మలు చేస్తున్నారని అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమా లు ప్రవేశపెట్టారని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి సంక్షేమ పథకాల విషయంలో ప్రజలే అర్థం చేసుకుం టారని,కరోన కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు ఎక్కడ ఆగలేదని,గత ప్రభుత్వంలో పచ్చ చొక్కా వాళ్ల కు మాత్రమే ప్రభుత్వ పథకాలను అందజేసే వాళ్లని, కానీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో కులాలకు, మతాలకు,ప్రాంతాలకు అతీతంగా సం క్షేమ పథకాలు అందిస్తున్నారని తెలియజేసారు, రా బోయే రోజుల్లో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మీ అందరి సహాయ సహకారాలు ఉండాలని కోరా రు.ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, జడ్పిటిసి ఉట్ల నాగమణి, మార్కాపుడి గాంధీ,కీసర లోకేశ్వరరా వు,సర్పంచ్ కీసర సైదులు,సొసైటీ అధ్యక్షులు పారుప ల్లి నాగేశ్వరరావు,రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు,పూసల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి,మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లో ఉన్న సబ్ ప్లాన్ నిధులను, ఎస్ సి ల లోన్స్ ను వెంటనే విడుదల చేయాలి

### ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మీ రయ్య మాదిగ




నరసరావుపేట. ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్రంలో లో లో సబ్ ప్లాన్ నిధులను ఏసీలు కేటాయించిన లోను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ ఎస్ గుంటూరు జిల్లా పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతీరాల మీరయ్య మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నరసరావుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా. మీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా ఎస్సీలకు రావలసిన సబ్ ప్లాన్ నిధులను ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ఎస్సి ల లో ఉన్న 59 ఉపకులాలకు అన్యాయం చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులను 59 కులాలకు సంబంధించిన లోన్లు లను మంజూరు చేయాలని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం సందర్భంగా ఈ విషయంలో చేసుకొని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రావలసిన లోన్లుల ను విడుదల చేయకపోతే రానున్న ఎన్నికలలో 59 ఉప కులాలు సరైన బుద్ధి చెబుతారని అన్నారు .ఎస్సీ కార్పొరేషన్ లోల్స్ మంజూరు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, నరసరావుపేట అధ్యక్షులు నందిగం ప్రసంగి, నాగేంద్రబాబు, రావూరి పేతురు, మాల మహా నాడు నాయకుడు గుజ్జర్లపూడి ఆనందరాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం వై సి పి ప్రభుత్వం: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను




పెనుగంచిప్రోలు ఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి:రా ష్ట్రంలో సంక్షేమ పథకాలలో మహిళలకు పెద్ద పీట వే స్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జనరంజక పాలనా అందిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను తెలిపారు, గురువారం నియోజ కవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు తంబరేణి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన డ్వాక్రా మహిళలకు సున్నవడ్డీ ప థకం ద్వారా మంజూరైన చెక్కులను అందచేసి తద నంతరం వాలంటీర్స్ పురాస్కాల అవార్డ్స్ అందచేసారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రా ష్ట్రంలో మహిళా సోదరిమణులకు ఇస్తున్న ప్రాధాన్య త దేశానికే ఆదర్శం అని,ఇంటిని చక్కగా సరిదిద్దే ఆ డబిడ్డకు చేయూత ఇవ్వడం ద్వారా కుటుంబ స్థితు లు మెరుగుపడతాయి అనే ఉద్దేశ్యంతో ముఖ్యమం త్రి గారు రాష్ట్రంలో ఏ పథకం చేపట్టిన మహిళలు పేరుతోనో తీసుకుని రావడం జరుగుతుందని, పాద యాత్ర లో ఆయన ఏదైతే మాట ఇచ్చారో ఆ మాటకు కట్టుబడి ఎన్ని ఇబ్బందులు వచ్చిన డ్వాక్రా రుణాలు మాఫీ చేయడం జరిగింది అని, రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంవత్సరానికి లక్ష రూపాయలు ఖచ్చితంగా లబ్ధి చే కూరుతుంది అని, అమ్మ ఒడి ద్వారా గానీ, విద్య దీవె న అయితే నేమి,వాహన మిత్ర,కాపు నేస్తం, చేయూత ఇలా ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో లబ్ధి కలిగించా మని ఇదంతా మీకు చేసిన మేలు అని మీరు తీసుకు న్న ప్రతి పైసా మీదే అయినప్పటికీ సరియైన కాపల దారుడు లేకపోతే ఆ డబ్బులు పరులు పాలు అవు తాయని దాని గమనించి ప్రతిపక్ష పార్టీలన్న ఏకమైన మీరు మా వైపు ఉంటే చాలని,ఇంకా వాలంటీర్స్ వారు వారియర్స్ లాగా పనిచేయాలని మీ మీద ప్ర భుత్వం పెట్టుకున్న నమ్మకానికి పదింతలు రెట్టింపు గా ప్రజలకు తమ సేవలను అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తన్నీరు నాగేశ్వరరావు,డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ ఊట్ల నాగమణి మార్కాపుడి గాంధీ, సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి,రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, రాష్ట్ర పూస ల కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి,వైస్ గుంటుపల్లి శ్రీనివాసరావు,వైసీపీ సీనియర్ నాయకులు వేల్పుల రవి కుమార్,లగడపాటి నాగేశ్వరరావు,గ్రామ పార్టీ అధ్యక్షులు కాకని హరి,వివిధ గ్రామాల సర్పంచ్ లు, సొసైటీ అధ్యక్షులు,గ్రామ ముఖ్యనాయకులు మెప్మా సిబ్బంది,దితరులు పాల్గొన్నారు.

## సాక్షి టీవీ వీడియో జర్నలిస్ట్ శ్రీనివాస్ ను సన్మానించిన దేవినేని అవినాష్



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఉక్రెయిన్ రష్యా యుద్ధ పరిస్థితులను తెలుగు ప్రజలకు చూపించేందుకు ప్రాణాలకు తెగించి వెళ్లి అక్కడ విధులు నిర్వహించి క్షేమంగా భారతదేశానికి తిరిగి వచ్చిన సాక్షి టీవీ వీడియో జర్నలిస్ట్ శ్రీనివాస్ నో విజయవాడ తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దేవినేని అవినాష్ సత్కరించారు శ్రీనివాస్ ఎంచుకున్న రంగంలో ఎన్నో ధైర్యసాహసాలను కూడగట్టుకుని యుద్ధ వాతావరణాన్ని కవర్ చేయడం సాహసోపేతమైన పనిగా అవినాష్ అభివర్ణించారు జర్నలిస్టుగా శ్రీనివాస్ పడిన కష్టానికి గుర్తింపు ఉంటుందని శ్రీనివాస్ జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత కడియాల బుచ్చిబాబు పలువురు కార్పొరేటర్లు పార్టీ నేతలు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ 50 వేలు చెక్కు అందజేత



నరసరావుపేట.ఏప్రిల్ 28(ప్రజాపాలన ప్రతినిధి ) : నాదెండ్ల మండలం లోని కనపర్రు గ్రామానికి చెందిన నాతని భిక్షాలు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 50 వేల రూపాయలు చెక్కును గురువారం జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు అందజేశారు, ఈ సందర్భంగా గుంజి శ్రీనివాసరావు మాట్లాడుతు మండలంలోని పేద ప్రజలకు అనారోగ్యానికి గురైతే మంత్రి విడదల రజిని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి డబ్బులు అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు, యాభై వేల రూపాయల చెక్కు అందించినందుకు నాతని భిక్షాలు వైకాపా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోపూరి సాగర్, జాన్ బాషా ,పూదోట బాలరాజ్, గాలి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర క్రియలు కు హాజరైన మాలేపాటి



కావలి ఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి :ఇటీవల మరణించిన టీడీపీ మహిళా నేత పొత్తూరు శైలజ భర్త పొత్తూరు అచ్చయ్య నాయుడు ఉత్తరక్రియలు గురువారం జరగగా కావలి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మాలే పాటి సుబ్బానాయుడు హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పి గన్నవరంలో డొక్కా సీతమ్మ వర్ధంతి కార్యక్రమం



పి గన్నవరం: ప్రజా పాలన ప్రతినిధి: నిరతాన్నధాత్రి శ్రీమతి డొక్కా సీతమ్మ చేసిన సేవలు ఆదర్శనీయమని పి. గన్నవరం ఎంపీడీవో కుమార్ తెలిపారు. ఈ మేరకు పి. గన్నవరం లో గురువారం నిర్వహించిన డొక్కా సీతమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని సీతమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కుమార్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ సేవలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజం పట్ల సేవాభావం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎండి అబ్బాస్, బులి సూరన్న, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల నిర్వహణలో నిర్లక్ష్యం ఊహించ వద్దు: ఎంపీడీవో కుమార్



పి గన్నవరం: ప్రజాపాలన ప్రతినిధి: ఉపాధి హామీ పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించి వద్దని పి.గన్నవరం ఎంపీడీవో కుమార్ సూచించారు. ఈ మేరకు పి. గన్నవరం మండలంలోని ఊడిమూడి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కుమార్ ఉపాధిహామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి హాజరు వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## 30 వేల మందికి అన్నదాన కార్యక్రమం



వినుకొండ ఏప్రిల్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) “”’ 30 వేల మందికి అన్నదాన కార్యక్రమం”’” వినుకొండ మండలం మద మంచి పాటి వీరాంజనేయ స్వామి తిరుణాల సందర్భంగా 21 తారీకు నుండి 28 వ తారీకు వరకు గత ఎనిమిది రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన నందు ప్రతిరోజు మూడువేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు మక్కెన. మల్లిఖార్జునరావు, తండ్రిగారైన చిన్న రామయ్య, పేరు మీదగా అన్నదాన కార్యక్రమాన్ని ఎనిమిదో రోజు అయిన ఈ రోజు ముఖ్యఅతిథిగా మక్కెన మల్లికార్జున మరియు కుమారులు మణిశంకర్ అన్నదానం లో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మా తండ్రి మక్కెన చిన్న రామయ్య ,కోరిక మేరకు గత 14 సంవత్సరాలుగా ఎద్దుల పోటీలు నందు అన్నదానం నిర్వహిస్తున్నామని, ఆఖరి రోజు ఈ రోజు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు దాదాపు 13 వేల మందికి అన్నదానం జరిగినట్లు తెలిపారు . ఈ కార్యక్రమానికి ముత్తినేని వెంకటేశ్వర్లు, రెడ్డి వెంకట రత్నం, గుడివాడ. గురునాథం తదితరులు పాల్గొని నిర్వహణ బాధ్యతలు చేపట్టారు.

# లంచాలు లేని ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలి అన్న ముఖ్యమంత్రి కలలో భాగమే వలంటీర్ వ్యవస్థ:మాజీ మంత్రి పేర్ని నాని




మచిలీపట్నం, ప్రజాపాలన ప్రతినిధి : పాలన పారదర్శకంగా ఉండాలంటే ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులు అందరికీ అందాలని లోటుపాట్లు ప్రభుత్వానికి తెలియాలని సంక్షేమ పథకాల వివరాలు ప్రజలకు తెలిసుండాలని ఈ రెండింటి మధ్య వారధి కావాలని వారు సంధాన కర్తలుగా ఉండాలని ఆ ఏర్పాటు వాలంటీర్ల వ్యవస్థలా బలంగా ఉండాలని ప్రజాస్వామ్యం ఉన్నంత వరకు ఇది మనుగడ సాగించాలని మాజీ మంత్రివర్యులు మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య ( నాని) నిర్వచించారు. గురువారం స్థానిక పోర్టు రోడ్డులోని మెహరబాబా ఆడిటోరియంలో “ వాలంటీర్లకు వందనం “ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వరుసుగా రెండో ఏడాది వాలంటీర్లకు వందనల 50 డివిజన్లకు సంబంధించి కార్యక్రమాన్ని గురువారం సైతం కొనసాగించారు. పలువురు కార్పొరేటర్లు, 823 క్లస్టర్ల సమక్షంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ ఘనంగా నిర్వహించిన ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే పేర్ని నాని వలంటీర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ, రాష్ట్రంలో 2 లక్షల 60 వేలమంది వలంటీర్లు అహర్నిశలు శ్రమిసస్తూ కొన్ని కోట్లమంది ప్రజలకు అమూల్యమైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో లంచాలు లేని వ్యవస్థను తీసుకురావాలని మన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కలలు కన్నారని , దానిలో భాగంగానే ఈ వలంటీర్ వ్యవస్థ పురుడు పోసుకుందని ఆయన వెల్లడించారు. మన వలంటీర్ వ్యవస్థ దేశంలోనే గొప్ప వ్యవస్థగా రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,33,333 మంది ఉత్తమ, గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవామిత్ర, సేవా రత్న, సేవావజ్ర అవార్డుల ప్రదానం కింద రూ.239.22 కోట్ల నగదు పురస్కారాలు అందచేస్తున్న ఘనత ముఖ్యమంత్రికే చెందుతుందన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్లలో సేవా రత్న 10 మంది, సేవా వజ్ర 2 , సేవా మిత్ర 659 మంది ఎంపిక కాబడ్డారని తెలియచేసస్తూ వారందరికీ అభినందనలు తెలిపారు. సమాజం పట్ల ప్రేమైనా ఉండాలి లేదా ముఖ్యమంత్రి అమలు చేసస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించాలనే బాధ్యత ఉంటేనే తప్ప ఈ ఉద్యోగం చేయలేరని ఎమ్మెల్యే పేర్ని నాని అన్నారు. 22 వ డివిజన్ అమ్మాజీ, 19 వ డివిజన్ పర్వీన్, ఖాలే ఖాన్ పేట శివగంగ ప్రాంతానికి చెందిన హరిత, 23 వ డివిజన్ గణేష్, 24 వ డివిజన్ లక్ష్మి, 19 వ సచివాలయానికి చెందిన భాగ్యలక్ష్మి తదితరులను సభాముఖంగా పలకరించిన ఎమ్మెల్యే పేర్ని నాని మీ పరిధిలో తాగునీరు ఏ విధంగా ప్రజలకు అందుతుంది ? పారిశుధ్య కార్మికులు వీధులు శుభ్రంగా ఊడుస్తున్నారా ? వీధిలైట్లు అన్ని సక్రమంగా వెలుగుతున్నాయా ? మీ క్లస్టర్లలో పర్యటిస్తుంటే ఆ ప్రాంత ప్రజలు తరచూ ఏయే పిర్యాదులు చేస్తున్నారు ? స్థానిక సమస్యలను మీరు ఎంతవరకు గుర్తిస్తున్నారు ? అంటూ వారిని ప్రశ్నించారు. మీ చొరవతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తమ పిల్లలకు స్కూల్ ఫీజులలో 50 శాతం రాయితీ ఇచ్చారని తమ పట్ల చూపిన ఔదార్యానికి మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు వాలంటీర్ల తరుపున చెబుతున్నానని హరిత అనే ఒక మహిళ తెలిపింది. అందుకు స్పందించిన ఎమ్మెల్యే పేర్ని నాని జవాబు ఇస్తూ, మీ నాన్నగారు మీ ఇంటికి కిరాణా కొట్టు నుంచి సరుకులు తీసుకువస్తే, ఇలానే థాంక్స్ చెబుతావా అమ్మా అని ..మీ స్వంత మనిషిని నేను.. ఇలా అందరి మధ్య కృతజ్ఞతలు చెప్పి ఎవరో పరాయివ్యక్తి మాదిరిగా నన్ను దూరం పెడతావా తల్లి ? అని వాలింటర్ల చప్పట్ల మధ్య పేర్కొన్నారు. వాలంటీర్లకు వందనం రెండవ రోజు కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తంటిపూడి కవిత థామన్ నోబుల్ , మచిలీపట్నం మాజీ మునిసిపల్ ఛైర్మెన్, పట్టణ వైస్సార్ సీపీ అధ్యక్షులు షేక్ సలార్ దాదా, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమీషనర్ చంద్రయ్య , మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ షేక్ ముస్తఫా ( అచ్చాబా), కార్పొరేటర్లు షేక్ అస్గర్ ఆలీ, శేషయ్య, ఏకసిరి వెంకటేశ్వరావు, చిత్తజల్లు ప్రసన్న, కొలుసు విజయలక్ష్మి హరిబాబు, మాడపాటి విజయలక్ష్మి వెంకటేశ్వరావు, మహమ్మద్ సాహెబ్, కేదారేశ్వరావు , మిరియాల రాంబాబు, యంద్రపాటి నాగేశ్వరరావు, చింతా వెంకటేశ్వరరావు, బడే నాగ రేవతి బాను, కేసన నాని పలువురు పార్టీ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## ఓ ఎన్ జి సి ఇచ్చిన సహకారంతో శిక్షకులు ఉన్నత శిఖరాలు చేరాలి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచంలో నేడు కంప్యూటర్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని, ఓ ఎన్ జి సి, ఆలిండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, సహకారంతో జరిగిన కంప్యూటర్ హార్డ్ వేర్ సాఫ్ట్ వేర్ శిక్షణ ముగింపులో ఓ ఎన్ జి సి అసెట్ మేనేజర్ అమిత్ నారాయణ తెలిపారు. గురువారం రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ ధర్మంచర కమిటీ హాల్ లో ఓ ఎన్ జి సి, ఆలిండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, సహకారంతో, విక్టరీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది ఎస్సీ ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ హార్డ్ వేర్ మరియు సాఫ్ట్ వేర్లలో రెండు నెలలు ఉచిత శిక్షణ కోర్సు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓ ఎన్ జి సి అసెట్ మేనేజర్ అమిత్ నారాయణ చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్, సర్టిఫికెట్లు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుబ్బల అమిత్ నారాయణ విశిష్ట అతిధులుగా స్వర్ణాంధ్రా వ్యవస్థాపకులు గుబ్బల రాంబాబు, ఓ ఎన్ జి సి, ఆలిండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ అంబటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పి. జగన్నాధ రావు, ట్రెజరర్ ఎమ్. నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి పి. జగన్నాధ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమిత్ నారాయణ మాట్లాడుతూ కోర్సులో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థి విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. కంప్యూటర్ విద్య నేడు చాలా ముఖ్యమైనదని తెలిపారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ఓ.ఎన్.జీ.సీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. ఓ.ఎన్.జీ.సీ సీఎస్ఆర్ నిధుల నుంచి ఎస్సీ ఎస్టీ కాంపోనెంట్ నిధుల నుంచి ఎస్సీ, ఎస్టీ విధ్యార్దుల విద్య, ఇతర మౌలిక వసతుల కోసం, అభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ చైర్మన్ అంబటి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ఓ ఎన్ జి సి మరియు ఎస్ సి, ఎస్ టి ఉద్యోగుల సహకారంతో ఎస్ సి, ఎస్ టి విద్యార్థుల విద్యా, ఉపాధి వంటి అవకాశాల కోసం ఎంతో డబ్బు వెచ్చిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ డి జి ఎం జ్యోతి, ఆడిటర్ బి. వెంకటేశ్వరరావు, జె. ప్రసాద్, విక్టరీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వేద పండితులకు ఘన సత్కారం

### ‘ఆచార్య’ మెమొంటోలు అందజేత





రాజమహేంద్రవరం : ప్రజాపాలన ప్రతినిధి: మెగాస్టార్ చిరంజీవి ఆచార్య చిత్రం విడుదల సందర్భంగా చిరంజీవి పిలుపు మేరకు చిరంజీవి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యువత నగర అధ్యక్షులు కేవీ చలపతిరావు అధ్యక్షతన వేదభూమి అయిన గోదావరి తీరాన రాజమహేంద్రవరంలో నిత్యం వేదం పఠిస్తూ, హిందూ ధర్మాలను ప్రచారం చేస్తూ, వేద విద్యార్థులకు వేదాన్ని నేర్పుతూ, దేవాలయాల్లో వేదం పఠిస్తూ భగవంతుని సేవలో వారి జీవితాన్ని ధారపోస్తున్న వేద పండితులను ఆచార్యులుగా గౌరవిస్తూ స్థానిక రాజమహేంద్రవరం ఆనంద్ రీజన్సీ హెూటల్ ఘన సత్కారం చేసి ఆచార్య మెమొంటోలు అందించటం జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ మెగా కుటుంబం మొదటి నుంచి సమాజానికి మంచి సందేశం ఇచ్చే సినిమాలు చేస్తూ, అభిమానులను, మంచి నడవడిక నేర్పారని, హిందూ ధర్మం పరిరక్షించే కార్యక్రమాలను తమ సినిమాల ద్వారా తీసి ప్రజలను దైవానికి మరింత చేరువచేయటం అభినందనీయమన్నారు. పండితులను సత్కరించాలని చిరంజీవి స్వయంగా చెప్పటం మంచి పరిణామమని వారి కుటుంబం, అభిమానులకు దైవం మరింత మంచి చేయాలంటూ వేద ఆశీర్వచనాలు అందజేసారు. వేద పండితులను సత్కరించటంపట్ల పలు బ్రాహ్మణ సంఘాలు, పురోహిత సంఘాలు హర్షం వ్యక్త పరుస్తూ, చిరంజీవికి, రామ్ చరణ్‌కి, అభిమాన సంఘాల నాయకులకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, ఆచార్య చిత్రం తూర్పుగోదావరి జిల్లా పంపిణీ దారులు భరత్ చౌదరి, డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరీ శంకర్, రాష్ట్ర చిరంజీవి అభిమాన సంఘాల నాయకులు సురేష్, జనసేన నగర ఉపాధ్యక్షులు దాసరి గురునాథం, జనసేన జిల్లా కార్యదర్శి తేజోమూర్తుల నరసింహమూర్తి, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ భాషా, సహాయ కార్యదర్శి కప్పల ప్రకాష్, పోతుల స్వామి, సోము, రవి, బషీర్, హేమంత్, శ్రీను, సుబ్రహ్మణ్యం, సతీష్, నాగేంద్ర, పీవీవీ సత్యనారాయణ, చిరంజీవి,రామ్ చరత్ అభిమాన సంఘాల నాయకులు ,అభిమానులు పాల్గొన్నారు ..

## బహుళ జాతి కంపెనీలకు ఎంపికైన ఎమ్మెస్సార్ విద్యార్థులు



కావలి ఏప్రిల్ 28 ప్రజాపాలన ప్రతినిధి :ఏపి స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ ఎంపికలలో కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ముగ్గురు బహుళజాతి కంపెనీలకు ఎంపికయ్యారు. కళాశాలలో తృతీయ సంవత్సరం బిఎస్సీ చదువుతున్న ఇండ్ల వాసంతి (ఎంఈసిఎస్) క్యాప్జెమినీ కి, కె.ఉషజ (ఎంఈసిఎస్) విప్రో వేస్ కి, ఏ.రమ్యశ్రీ (ఎంపిసిఎస్) టిసీఎస్ కంపెనీకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ మాట్లాడుతూ విద్యార్థులు వ్రాత పరీక్ష, ఈమెయిల్ రైటింగ్, టెక్నికల్ రౌండ్, హెచ్‌ఆర్ రౌండ్ పూర్తి చేసుకొని బహుళజాతి కంపెనీలలో ఉద్యోగులుగా ఎంపికయ్యారన్నారు. ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామన్నారు. తగిన శిక్షణను ఇచ్చి ఉద్యోగిగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యార్థులు పలు బహుళ జాతి కంపెనీలకు ఎంపికవడం కళాశాలకు గర్వకారణమన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఈ సందర్భంగా అబినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్ మెంట్ ఆఫీసర్ గొట్టిపాటి కొండపనాయుడు, అధ్యాపకులు కిరణ్, మహేష్, శ్రీనాద్, తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం స్వతంత్ర రాలేదంటూ గ్రామస్తుల సామూహిక ఆమరణ నిరాహార దీక్ష



గోకవరం ప్రజాపాలన విలేఖరి ఏప్రిల్ 28 :గోకవరం మండలంలోని అచ్చుతాపురం గ్రామస్తులు కరెంట్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం నుండి గ్రామంలో సామూహిక ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ స్టేషన్ నుండి ఐవోసీల్ కంపెనీకి ఒక కిలోమీటర్ దూరం ఉండగా, కరెంటు వైర్లు సులభంగా తీసుకువెళ్లే అవకాశం ఉండగా మూడు కిలోమీటర్ల చుట్టూ తిప్పి గ్రామం మధ్య నుండి 33కెవి హై టెంక్షన్ వైర్లు ఎందుకు వేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించి అచ్చుతాపురం గ్రామస్తులను కాపాడాలన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తక్షణమే అచ్యుతాపురం గ్రామం విచ్చేసి తమ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం గ్రామస్తుల కరెంటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిల పక్ష పార్టీ తరుపున జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్య చంద్ర మరియు అచ్చుతాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగం పై దాడులకు దిగడం సరైన పద్ధతి కాదు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి ఏప్రిల్ 28: గుడివాడలో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేస్తున్న కొందరు వ్యక్తులు, అధికార యంత్రాంగం పై దాడులకు దిగడం సరైన పద్ధతి కాదని సిపిఎం పార్టీ నాయకులు మురాల రాజేష్ ఖండించారు. గుడివాడ సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఆర్సిపి రెడ్డితో కలిసి రాజేష్ మీడియాతో మాట్లాడారు. అక్రమ మట్టి తవ్వకాలు అడ్డుకున్న గుడివాడ ఆర్ ఐ అరవింద్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, బాధితుడి పైనే కేసులు నమోదు చేయడం అన్యాయమని ఆయన అన్నారు. నియోజకవర్గం లో ఎటువంటి అనుమతులు లేకుండా పలు గ్రామాల్లో యదేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని అధికార యంత్రాంగం జోక్యం చేసుకొని తవ్వకాలను అడ్డుకోవాలని రాజేష్ డిమాండ్ చేశారు.

## విధి నిర్వహణలో రాజీపడే ప్రసక్తే లేదు



పొన్నూరు ఏప్రిల్28( ప్రజా పాలన ప్రతినిధి) : అట్టడుగు స్థాయి వర్గాల వారి అభ్యున్నతికి అహర్నిశలు పారదర్శకంగా పనిచేస్తానని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందేలా చూడటమే తమ ధ్యేయమని పొన్నూరు ఎంపిడిఓ అత్తోట దీప్తి అన్నారు. గురువారం ఎంపిడిఓ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సమర్ధవంతంగా విధులను నిర్వర్తించటంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు సంభందించిన కార్యకలాపాలు పంచాయితీ రాజ్ గ్రామీణ నీటి స్కీం శాఖల పరిధిలో జరుగుతాయని తెలిపారు. పెన్షన్ల ప్రక్రియలో అవినీతికి తావులేకుండా సచివాలయ వ్యవస్థ ద్వారా జరుగుతుందని, ఒకే ఇంట్లో రెండు రకాల పెన్షన్లు ఏ విధంగా ఉంటాయో వాటికి గల వ్యత్యాసాలను వివరించారు. తాను ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకూ అనర్హులైన వారికి ఒక్కరికి కూడా పెన్షన్ శాంక్షన్ కాలేదని స్పష్టం చేశారు. విధినిర్వహణలో క్రింది స్థాయి సిబ్బంది అవినీతికి పాల్పడితే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఎవరైనా సంక్షేమ పథకాల అమలుకు డబ్బులు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఇంకా ఎవరైనా ఉంటే సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## అధైర్యపడవద్దు.. అండగా ఉంటా... మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు



చీరాల, ఏప్రియల్ 28, ప్రజాపాలన : చీరాలమండలం దేవినూతల గ్రామంలో,అదే గ్రామస్తుడైన నక్కల బాలకృష్ణ అనే రైతుకి సంబంధించిన వరిగడ్డి అగ్ని కి ఆహుతైంది. సమాచారం అందిన వెంటనే మాజీమంత్రి డాక్టర్ పాలేటి రామారావు, ఘటనస్థలానికి చేరుకున్నారు. రైతు తెలిపిన వివరాలప్రకారం రెండులక్షలనష్టం జరిగిందని తెలిపారు. రామారావు జరిగినసంఘటన గురించి, సంబంధిత అధికారులతో మాట్లాడారు. నష్టపోయిన రైతుకు అన్నివిధాలా ఆదుకుంటామని పాలేటి ధైర్యం చెప్పారు. పెద్దమొత్తంలో నష్టం జరగటంవలన, రైతుకుటుంబం పాలేటి ముందు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీ అర్బన్ ఇన్ఫ్రాస్రేక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, పి ఎ సి ఎస్ చైర్మన్ బోయిన కేశవులు, ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణారెడ్డి నాగేశ్వరరెడ్డి, వల్లు వేదాద్రి పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ఆమంచి



చీరాల, ఏప్రియల్ 28,ప్రజాపాలన : చీరాల మండలం, కావూరివారి పాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ చీరాల మండల పార్టీ అధ్యక్షుడు మేడిబోయిన బలరామి రెడ్డి ఆధ్వర్యంలో, ఏర్పాటుచేసిన ఎంబిఆర్. వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో,చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని, వాటర్ప్లాంట్ను ప్రారంభించారు. ఆమంచి వెంట, ఏఎంసి చైర్మన్ మార్పు గ్రెగొరీ,కౌన్సిలర్లు పాపిశెట్టి సురేష్ నాయుడు,సల్లూరి సత్యానందం,ఉప్పులూరి విజయభాస్కర్ రెడ్డి,షేక్ రెహమాన్,యాతం మేరిబాబు,యాతం సునీల్,మంచాల వెంకటేశ్వర రెడ్డి,మంచాల రమేష్,దేగల నాగేశ్వరరావు,జంగం డానియల్,గవిని పిచ్చయ్య,మద్దిబోయిన వెంకటేశ్వర్లు,గరికపాటి సుదీర్,దేవరపల్లి దిలీప్,కోటి దాసు,డొక్కా సురేష్,మల్లారపు కృష్ణారావు,శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లాకు తొలిసారి విచ్చేసిన గుంటూరు రేంజ్ డి.ఐ.జి త్రివిక్రమ్ వర్మ



బాపట్ల ప్రజా పాలన ప్రతినిధి:గుంటూరు రేంజ్ డి. ఐ.జి, డాక్టర్ సి. ఎం,త్రివిక్రమ్ వర్మ ఐపీ.ఎస్ గౌతమ బుద్దుడు మేమంటాం ఇచ్చిన జిల్లా ఎస్పి వకుళ జిందాల్ ఐ.పి.ఎస్ దిశా యాప్ మరియు డ్రగ్స్ పై బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలోని విద్యార్థులతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డి. ఐ. జి, మరియు జిల్లా ఎస్పీ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలోని విద్యార్థులతో గుంటూరు డి.ఐ.జి, మాట్లాడుతూ సరదా కోసం డ్రగ్స్ అలవాటు చేసుకుని, వాటికి బానిసలై ఎంతో మంది స్టూడెంట్స్ తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని, క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధుల వలన కలిగే భయంకరమైన బాధల నుండి బాధితులకు ఉపశమనం కలిగించడానికి సాధారణంగా మెడికల్ విభాగంలో కొన్ని డ్రగ్స్ లను వినియోగించుకోవడానికి అనుమతి ఉందని, కానీ కొంతమంది స్వార్థపరులు తమ స్వలాభానికి విద్యార్థుల్ని డ్రగ్స్ కు బానిసలుగా చేస్తున్నారని, కావున విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండి వారి విలువైన జీవితాలను మెరుగు పరుచు కోవాలని కోరినారు. దిశ యాప్ గురించి మాట్లాడుతూ దిశ యాప్ ద్వారా ఇప్పటి వరకు సుమారు 5 లక్షల 50 వేల దిశా ఎస్. వో . ఎస్ కాల్స్ వచ్చాయని, వాటిలో సుమారు 12,000 కాల్స్ లను ఎఫ్ఐఆర్ చేశారని, ఎక్కువ మొత్తంలో భర్త వేధిస్తున్నాడని, వాట్సప్ ఫేస్బుక్ నుండి అసభ్యకరమైన మెసేజ్ లు చేస్తున్నారని, రాత్రిపూట వెహికల్స్ అందుబాటులో లేనప్పుడు సహాయం కోసం దిశా ఎస్ ఓ ఎస్ కాల్స్ వచ్చాయని తెలిపినారు. తర్వాత దిశా ఇన్నోవేషన్ జరిగిన తర్వాత మహిళలపై జరుగు నేరాల విచారణ వేగవంతమైనదని ఇటీవల ఒక మహిళ హత్య కేసులో 7 రోజుల్లో విచారణ ముగించి ఛార్జ్ షీట్ వేశారు అని, ఫోక్సో కేసులో 70 రోజుల్లోనే విచారణ ముగించి ముద్దాయికి శిక్ష కూడా వేయించారు అని తెలిపారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్ వ్యవస్థ ఉంటుందనీ వారు స్టేషన్ కు వెళ్ళిన మిమ్మల్ని సాదరంగా ఆహ్వానించి మీ యొక్క సమస్యను తెలుసుకుంటారని, మీకు జరిగిన అన్యాయం గురించి ఏ స్టేషన్ లో అయిన రిపోర్ట్ ఇచ్చిన వారు తక్షణం జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తారని తెలిపినారు. విద్యార్థులు అందరు దిశా యాప్ ను తమ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలి అని కోరారు. బాపట్ల జిల్లా %వ్రా% మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తులకు దిశ యాప్ ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని, దిశ %వూూ% బటన్ ప్రెస్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు మీ వద్దకు వచ్చి ఆదుకుంటారని అలాగే ఒంటరిగా ఆటోలు, క్యాబ్లలో ప్రయాణించే మహిళలు ట్రాక్ వై ట్రావెల్ఆప్షన వినియోగించుకుంటే, వారు వెళ్లే రూట్ను ట్రాక్ చేస్తామన్నారు. ఆ వాహనం సరియైన మార్గంలో వెళ్ళనిచో వెంటనే సంబంధిత ప్రాంతపు పోలీసులను అప్రమత్తం చేస్తుందని తెలియచేసారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి మహిళలు, విద్యార్థినులు, యువతులు ఈ దిశా యాప్ డౌన్లోడ్ చేసుకోని సక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ మధ్య కాలంలో యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్ కు బానిసలుగామారి తమ విలువైన జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్తో విచక్షణ కోల్పోతారని, ఏం చేస్తున్నారో కూడా వారికి తెలియదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారు కానీ పిల్లలు చెడు మార్గంలో పడి వారి ఆశలపై నీరు కారుస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. కాలేజీలో ముందుగా విష్ జి సుమ సాహితి గారు మరియు ఐటీ కోర్ టీమ్ సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దిశా యాప్ డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ ల గురించి, దిశా యాప్ లో ఏయే అంశాలు పొందు పరిచి ఉన్నాయి వాటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలి మరియు డ్రగ్స్ లోని రకాలు, డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి కూలంకుషంగా వివరించారు. బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీ సిబ్బంది, విద్యార్థులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నిన్న టీసీఎస్ కు 60 మంది, నేడు క్యాప్‌కు 50మంది సెయింట్ ఆన్స్ విద్యార్థులు ఎంపిక



చీరాల, ఏప్రియల్ 28, ప్రజాపాలన : చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, దేశంలోని ప్రముఖ కంపెనీలు, ఉద్యోగాలు ఇచ్చేందుకు పోటీ పడుతున్నాయి. డాక్టరేట్లు చేసిన ప్రొఫెసర్లు, నాణ్యమైన విద్య, మెరుగైన వసతులతో సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అయితే చాలు అన్న ఆత్మవిశ్వాసంతో, పలు కంపెనీలు వరుసగా ఇంటర్వ్యూలు నిర్వహించటం నిదర్శనంగా మారింది. నిన్న ప్రముఖ టీసీఎస్ కంపెనీ 60 మందిని ఎంపిక చేయగా, నేడు క్యాప్ జెమిని మరో 50 మంది విద్యార్థులను తమ కంపెనీకి ఎంపిక చేసుకోవడాన్ని బట్టి, సెయింట్ఆన్స్ కళాశాల కీర్తి జాతీయస్థాయిలో గుర్తించబడిందని స్పష్టమవుతోంది. అంతే కాక, ఒక్క ఏప్రియల్ నెలలోనే, నాలుగు ప్రముఖ కంపెనీ లు ఇంటర్వ్యూ లు నిర్వహించడం గమనార్హం. టెక్ మహీంద్రా కంపెనీ 26 మందిని, ఇన్నోమైండ్స్ ఆరుగురుని, టి సి ఎస్ కంపెనీకు 60 మంది విద్యార్థులు ఎంపిక కాగా ,ప్రముఖ మల్టీనేషనల్ సాఫ్ట్ వేర్ కంపెనీ క్యాప్ జెమిని కంపెనీకి, చీరాల సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, 50 మంది ఎంపికైనట్లు, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు సంయుక్తముగా తెలియజేశారు. క్యాప్ జెమిని కంపెని వారు, 2022 సంవత్సరం ఇంజినీరింగ్ పూర్తి కాబోయే విద్యార్థులకు, వర్చువల్ పద్దతి ద్వారా నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో, 50 మంది విద్యార్థులు ఎంపికైనట్లు, కళాశాల ప్రిన్సిపాల్ మొయిద వేణుగోపాలరావు తెలియజేశారు. ఈ ప్రాంగణ ఎంపికలలో ఎంపికైన విద్యార్థినికి రు. 3.90 లక్షల వార్షిక వేతనము మరియు ఇతర అలవెన్సులు లభిస్తాయని, కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి యన్. పూర్ణచంద్ర రావు తెలిపారు. వీరికి రెండవ సంవత్సరం నుండి సి , సి ప్లస్ ప్లస్ పైథాన్, యాప్టిట్యూడ్, కమ్యూనికేషన్ స్కిల్స్ లలో శిక్షణ ఇవ్వడం వలన ఈ ఎంపికలను సాధించినట్లు తెలిపారు. క్యాప్ జెమిని కంపెనీ వారు, నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో, ఎంపికైన విద్యార్థులకు, సి.యస్.ఇ. విభాగాధిపతి డా.పి.హరిణి గారు, ఇ.సి.ఇ విభాగాధిపతి డా.కె.జగ దీష్ బాబు, ఇ.ఇ.ఇ ఇన్ చార్జి విభాగాధిపతి డా.యస్.వి.డి అనిల్ కుమార్, మెకానికల్ విభాగాధిపతి వి.లక్ష్మి నారాయణ, వివిధ విభాగాధిపతులు, మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధినీ,విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన: టీడీపీ శ్రేణుల్లో పెరిగిన జోష్



కారంచేడు(పర్చూరు), ఏప్రియల్ 28, ప్రజాపాలన : పర్చూరు నియోజకవర్గం కారంచేడు మండలం, స్వర్ణ గ్రామంలో సభ్యత్వ కార్యక్ర మం జోరుగా సాగుతోంది. మండల ఐటీడీపి కోఆర్డినేటర్ వెంకటేష్, తెలుగుయువత కట్టరాజు, తెలుగుదేశం పార్టీ సభ్యత్వంపై, ప్రజలకు అవగాహన కల్పించారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నేతృత్వంలో, బాపట్ల పార్లమెంటు పరిధిలోని, ఆయా నియోజకవర్గాలలో,తెలుగుదేశంపార్టీ సభ్యత్వనమోదు ఊహించిన దానికంటే అధికసంఖ్యలో నమోదు కావడం తో, టీడీపీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. బాపట్ల పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో,అంచనాలకు మించి,ఎక్కువగా సభ్యత్వాలు నమోదు కావడం తో, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశంపార్టీయేనన్న నమ్మకాన్ని రెట్టింపు చేస్తున్నాయి. దీంతో ఆయానియోజకవర్గాలు, మండలా లు, గ్రామాలలో, తెలుగుదేశంపార్టీ నాయకులు క్షేత్ర స్థాయి నుండి ద్విగుణీకృత ఉత్సాహంతో, సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నారు పర్చూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో,సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంకొల్లు మండల తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో, గన్నవరంలో,ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. కారంచేడు మండలంలోని స్వర్ణలో, సభ్యత్వ నమోదుకార్యక్రమంలో,పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో చీరలు, పండ్లు పంపిణీ



చీరాల, ఏప్రియల్ 28, ప్రజాపాలన : అనునిత్యం రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా,రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, ఫైర్ ఆఫీస్ రైల్వే గేట్ రోడ్ లోని, మాజీ మంత్రి జాగర్లమూడి లక్ష్మీపద్మావతి అనాధ మహిళా వృద్ధాశ్రమములో, రొటేరియన్ గుర్రం రాఘవరావు ఆర్థిక సహకారంతో, చీరలు, పండ్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ మెంబర్ గుర్రం రాఘవరావు, మనోరమ పెళ్ళి రోజు సందర్భంగా, వారి ఆర్థిక సహకారంతో, వృద్ధాశ్రమంలోని 25 మందివృద్ధురాళ్లకు,చీరలు, పండ్లు పంపిణీ చేశామని, రోటరీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, గుర్రం రాఘవరావు, గోలి.మల్లిఖార్జునుడు,జి.వై.ప్రసాద్,చందలూరి బాల వెంకటేశ్వరరావు,అత్తులూరి భాను ప్రసాద్, ఆలపాటి మధుసూ దనరావు, వల్లెపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆధారాభిమానాలు పొందాలి: ఎమ్మెల్యే కరణం బలరామ్



చీరాల, ఏప్రియల్ 28, ప్రజాపాలన : నాణ్యమైన వస్తువులను, అందుబాటులో ఉండే ధరలతో, వినియోగదారులకు అందించి, ప్రజల ఆధారాభిమానాలు పొందాలని, విషాల్ మెగా మార్ట్ నిర్వాహకులకు, ఎమ్మెల్యే కరణం బలరామ్ సూచించారు. చీరాల మండలం సిపాయిపేట లో, చీరాలలో అతిపెద్ద షాపింగ్ మాల్ అయిన విషాల్ మెగామార్ట్ ను, శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు తనయుడు, యువ నేత శిద్దా సుధీర్, మాజీమంత్రి డాక్టర్ పాలేటి రామారావు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి డా.వరికూటి అమృతపాణి, మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, దేవాంగ కార్పోరేషన్ ఛైర్మన్ బీరక సురేంద్ర, రాష్ట్ర అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు,మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు మరియు షాపింగ్ మాల్ అధినేత కొత్తమాసు. వెంకటశ్యామ్‌రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ, గంగమ్మ అమ్మవార్ల దేవాలయాల్లో, ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు



కారంచేడు(పర్చూరు), ఏప్రియల్ 28, ప్రజాపాలన : నిత్యావసరాల ధరల పెంపు, పెట్రోలు డీజిల్ పన్నుల పెంపు పేరుతో, ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్న,అరాచక పాలనను అంతమొందించు తల్లీ అంటూ..తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అమ్మవార్లను వేడుకున్నారు. కారంచేడుపరిధిలోని కనకదుర్గమ్మ, అమ్మవార్ల దేవాలయాలలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలో జరగనున్న మహానాడు కార్యక్రమం విజయవంతం కావాలని, సభ్యత్వ నమోదు ఎటువంటి ఆటం కాలు లేకుండా జరగాలని, రాబోయేఎన్నికలలో టిడిపి అఖండవిజయం సాధించి, చంద్రబాబు ముఖ్యమంత్రి అయి,ప్రజలను కష్టాలనుంచి గట్టెక్కిం చి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా, ఆశీర్వదించాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సమంత బర్త్ డే స్పెషల్ సర్ ప్రైజ్.. కావ్యనాయకి





స్టార్ హీరోయిన్ సమంత ఇటీవల హీరో అక్కినేని నాగచైతన్యకు విడాకులు ఇస్తున్నట్టుగా ప్రకటించి షాకిచ్చింది. చై కూడా తాము విడిపోతున్నామంటూ సేమ్ ప్రకటన చేయడంతో ప్రేక్షకులతో పాటు ఇండస్ట్రీ వర్గాలు కూడా ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. అయితే ఆ తరువాత నుంచే సమంత కెరీర్ మరింతగా స్పీడందుకుంది. వ్యక్తిగత జీవితంలో చోటు చేసుకున్న అనూహ్య మార్పులని స్వీకరిస్తూనే సామ్ తన పూర్తి దృష్టిని సినీమాలపై పెట్టింది. ఇదే టైమ్ లో సమంతకు భారీ ఊరటని కలిచింది. చిత్రం 'పుష్ప ది రైజ్'.ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కించారు. ఈ మూవీ కోసం తొలి సారి 'ఊ అంటావా మావా.. ఊహూ.. అంటావా..ఐటమ్ సాంగ్ తో ఒక్కసారిగా దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. గతంలో 'ఫ్యామిలీ మ్యాన్ 2' లో నటించినా ఆ సీరిస్ కి మించిన పాపులారిటీని ఈ ఒక్క పాట సామ్ కు తెచ్చిపెట్టింది. ఈ పాట అందించిన జోష్ తో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు కమర్షియల్ యాడ్స్ లో నటించడం మొదలు పెట్టింది.ఇదిలా వుంటే ఆమె నటించిన తొలి మైథలాజికల్ రొమాంటిక్ డ్రామా 'శాకుంతలం'. గుణశేఖర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్ పై నీలిమా గుణ నిర్మించిన ఈ చిత్రం చిత్రీకరణ పూర్తి చేసుకుని గత కొంత కాలంగా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది.అప్పుడెప్పుడో శాకుంతం స్టార్టింగ్ లో ఈ చిత్రంలోని సమంత లుక్ అంటూ ఓ పోస్టర్ ని విడుదల చేసిన మేకర్స్ ఆ తరువాత దీనికి సంబంధించిన అప్ డేట్ ని విడుదల చేయలేదు. దీంతో సామ్ చేసిన శ్రమంతా వృధాప్రయాసేనా అనే కామెంట్ లు వినిపించాయి.తాజాగా సమంత పుట్టిన రోజును పురస్కరించుకుని ఈ చిత్ర బృందం శాకుంతలంగా సమంత ముగ్ధమనోహరమైన రూపానికి సంబంధించిన లుక్ ని గురువారం ఉదయం విడుదల చేసి సామ్ ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేసింది. వూట్ సారీలో వయ్యారాలు పోతూ చెలికాడికై విరహ వేదనతో ఎదురుచూస్తున్న దేవకన్య కావ్యనాయకిలా కనిపిస్తున్న సమంత లుక్ చూడటానికి రెండు కళ్లు చాలడం లేదు. నాభి అందాలతో ముగ్ధమనోహరిగా సామ్ కనిపిస్తున్న తీరు విశేషంగా ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించిన ఈ చిత్రంలో సామ్ కు జోడీగా మలయాళ నటుడు దేవ్ మోహన్ దుష్యంతుడిగా నటించారు. అదితి బాలన్ అనన్య నాగళ్ల ప్రకాష్ రాజ్ మోహన్ బాబు గౌతమి కబీర్ బేడీ మధుబాల కబీర్ దుహన్ సింగ్ అల్లు అర్హ వర్షిణి సౌందరరాజన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి కళ అశోక్ ఛాయాగ్రహణం శేఖ్ వి. జోసెఫ్ సంగీతం మణిశర్మ ఎడిటింగ్ ప్రవీణ్ పూడి. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్లో వున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

## కేజీఎఫ్2 మైండ్ బ్లోయింగ్: హీరో నవదీప్




యశ్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం కేజీఎఫ్2. ఈ చిత్రం విడుదల అయిన మొదటి రోజు నుండి సినిమా పై విమర్శలు, ప్రముఖుల, సినీ పరిశ్రమ కి సంబంధించిన వారు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ లిస్ట్ లోకి హీరో నవదీప్ తాజాగా చేరిపోయారు. ఈ హీరో సినిమా పై ఓ రేంజ్ లో కామెంట్స్ చేశారు.కేజీఎఫ్2 మైండ్ బ్లోయింగ్ అంటూ చెప్పుకొచ్చారు. బాడీ గూస్ బంప్స్ తో అలిసి పోయింది అంటూ చెప్పుకొచ్చారు. నవదీప్ చేసిన వ్యాఖ్యలు కొద్ది సేపటికే సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతోంది. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో రవీనా టాండన్, సంజయ్ దత్, రావు రమేష్, ప్రకాష్ రాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

## చరణ్ పాత్రను తగ్గించడం నా వల్ల కాలేదు



చూడటానికి కొరటాల చాలా కూల్ గా కనిపిస్తారు. చాలా తక్కువగా మాట్లాడతారు .. ఎక్కువగా పని చేస్తారు. ఆయన నుంచి ఇంతవరకూ వచ్చిన ప్రతి సినిమా హిట్. ఒకదానికి మించి మరొకటి బ్లాక్ బస్టర్. కథాకథనాలను తయారు చేసుకునే తీరు .. పాత్రలను మలిచే పద్ధతి .. మాటలు రాసుకునే విధానం .. పాటలను ప్రవేశపెట్టే పద్ధతి ప్రత్యేకంగా అనిపిస్తాయి. ఆయన తాజా చిత్రంగా రూపొందిన 'ఆచార్య' ఈ నెల 29వ తేదీన థియేటర్లకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా తాజా ఇంటర్వ్యూలో కొరటాల మాట్లాడుతూ .. "ముందుగా చరణ్ గారితో ఒక కథను అనుకున్నాను. కానీ అప్పుడు ఆయన 'ఆర్ ఆర్ ఆర్ ప్రాజెక్టులో చాలా బిజీగా ఉన్నారు. దాంతో మరో కథతో చిరంజీవిగారితో చేయాలనుకున్నాను. ఆయన ఓకే అనడంతో మరో కథను రెడీ చేసుకోవడం మొదలుపెట్టాను. రాస్తూ వెళుతున్నా కొద్దీ ఇందులోని సిద్ధు పాత్ర చాలా పవర్ఫుల్ గా వచ్చింది. ఈ పాత్రను చరణ్ చేస్తే బాగుంటుందని అనిపించింది. అలా ఈ కథలోకి కూడా చరణ్ వచ్చాడు.ముందుగా చిన్నదిగా మొదలైన సిద్ధు పాత్ర క్రమంగా పెరుగుతూ పోవడం మొదలైంది. కావాలని నేను పెంచడం లేదు .. కానీ ఆ పాత్ర పరిధి అంతటితో ఆగడం లేదు. సిద్ధ పాత్రను తగ్గిద్దామనుకున్నా తగ్గించలేక పోయాను. సిద్ధ పాత్రపై ప్రేమ పెంచుకోకుండా ఎంతవరకూ రాయాలో అంతవరకూ మాత్రమే రాయాలని నిర్ణయించుకున్నాను. అలా రాస్తేనే ఆ పాత్ర అంతగా హైలైట్ అయింది. చిరంజీవిగారి పక్కన .. ఆయన పాత్రతో సమానమైన పాత్రను ఎవరు చేయగలరు? అనుకున్నాను. 'ధర్మస్థలి' .. ఓ గురుకులం .. ఆచార్య .. ఓ శిష్యుడు .. అనుకున్నప్పుడు నా కళ్ల ముందు చరణ్ మాత్రమే కనిపించాడు. నా ఫోన్ లో చరణ్ నెంబర్ ను కూడా నేను 'సిద్ధ' పేరుతోనే ఫీడ్ చేసుకున్నాను. అంతగా ఆ పాత్రకి ఆయన సెట్ అవుతాడని నాకు అనిపించింది. అదే మాటను చిరంజీవి గారికి చెప్పాను. అప్పుడు ఆయన వద్దనీ అనలేదు .. అలాగని చరణ్ వైపు మొగ్గుచూపలేదు. చరణ్ దగ్గరికి వెళ్లి కథ .. పాత్ర చెప్పి ఆయన ఏమంటాడో చూడమని చెప్పారు. అలా ఈ కథ చరణ్ దగ్గరికి వెళ్లింది'' అని చెప్పుకొచ్చారు.

## హిట్ టాక్ వచ్చినా 'కేజీఎఫ్ 2'కు అక్కడ నష్టాలు తప్పవా?




కన్నడ రాక్స్టార్ యశ్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన తాజా చిత్రం 'కేజీఎఫ్ 2'. హొంబాలే ఫిలింస్ బ్యానర్ పై విజయ్ కిరగందుర్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించగా.. బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్ గా చేశారు. 2018లో సైలెంట్ గా వచ్చి నేషనల్ వైడ్ గా సెన్సేషన్ క్రియేట్ చేసిన 'కేజీఎఫ్ చాప్టర్ 1' కు కొనసాగింపుగా రూపుదిద్దుకున్న ఈ సినిమా ఏప్రిల్ 14న అట్టహాసంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.చాప్టర్ 1 ఎక్కడైతే ముగుస్తుందో అక్కడ నుంచే సెకండ్ పార్ట్ ప్రారంభం అవుతుంది. కథ పెద్దగా లేకపోయినా.. హీరో ఎలివేషన్ సీన్స్ యాక్షన్స్ ఎపిసోడ్స్ పీక్స్ లో ఉంటాయి. కేజీఎఫ్ కు కింగ్ గా తనదైన నటన బాడీ లాంగ్వేజ్ తో యశ్ మరోసారి అదరగొట్టేశారు.అలాగే ప్రతి సీన్ ను ప్రశాంత్ నీల్ చాలా గ్రిప్పింప్ గా రూపొందించాడు. మొత్తానికి తొలి రోజే పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న ఈ సినిమా.. భాషతో సంబంధం లేకుండా అన్ని చోట్ల భారీ వసూళ్లను రాబడుతూ బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది.విడుదలై రెండు వారాలు గడుస్తున్నా చాలా చోట్ల కేజీఎఫ్ 2 జోరు తగ్గలేదు. అయితే ఏపీలో మాత్రం హిట్ టాక్ వచ్చినా ఈ చిత్రానికి నష్టాలు తప్పేలా కనిపించడం లేదు. నైజాంలో ఈ సినిమాను రూ.25 కోట్లకు కొనుగోలు చేయగా.. రెండు వారాల్లో రూ.39.71 కోట్ల షేర్ ను వసూల్ చేసి అక్కడ బయ్యర్లకు భారీ లాభాలను తెచ్చిపెట్టింది. ఏపీ విషయానికి వస్తే.. ఇక్కడ కేజీఎఫ్ 2ను రూ.49 కోట్లకి కొనుగోలు చేశారు.కానీ టికెట్ రేట్లు తక్కువగా ఉండటం వల్ల ఇప్పటి వరకు ఈ చిత్రం రూ. 36.28 కోట్ల షేర్ నే రాబట్టగలిగింది. దీంతో ఇప్పుడీ సినిమా ఆంధ్రాలో బ్రేక్ ఈవెన్ అవ్వాలంటే.. మరో రూ.12.72 కోట్ల షేర్ ను వసూల్ చేయాల్సి ఉంటుంది. ఏదేమైనా ప్రస్తుత పరిస్థితుల్లో ఇంత పెద్ద భారీ టార్గెట్ ను రీచ్ అవ్వడం అంటే కష్టమనే అంటున్నారు. పైగా రేపు కొరటాల శివ దర్శకత్వంలో చిరంజీవి ఆయన తనయుడు రామ్ చరణ్ కలిసి చేసిన 'ఆచార్య' విడుదల కాబోతోంది. ఈ మెగా మల్టీస్టారర్ పై అంచనాలు వేరె లెవల్ లో ఉన్నాయి. మరి ఆచార్యతో పోటీ పడి కేజీఎఫ్ 2 ఏపీలో బ్రేక్ ఈవెన్ టార్గెట్ ను చిత్తు చేస్తుందో.. లేదో.. చూడాలి.

## రెండు దశాబ్ధాల తర్వాత మందాకిని రీఎంట్రీ



వహావా నీ యవ్వనం.. వహావా నీ యవ్వనం.. వహావా నీ రాజసం..! సూపర్ స్టార్ కృష్ణ నటించిన క్లాసిక్ మూవీ 'సింహాసనం' నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ ఇది. ఈ పాట విజువల్స్ లో ఒక అందమైన ముఖం అభిమానుల్ని ప్రత్యేకంగా ఆకర్షిస్తుంది. వహావా నీ పౌరుషం .. వహావా నీ రాజసం ! అంటూ క్లాసిక్ సాంగ్ లో మందాకిని ఇచ్చే ఎక్స్ ప్రెషన్స్ ని కృష్ణ అభిమానులు ఇప్పటికీ మరువలేరు. ఆ సినిమాతో మందాకినికి తెలుగు జనంలో ఫాలోయింగ్ అసాధారణంగా పెరిగింది. గాజు కళ్లతో క్యూట్ అప్పియరెన్స్ తో మాయ చేసే అందం మందాకిని సొంతం.అప్పటికే మందాకిని హిందీ చిత్రసీమలో పెద్ద స్టార్ గా ఎదుగుతోంది. రామ్ తేరి గంగా మైలీ స్టార్ గా మందాకినికి గొప్ప గుర్తింపు ఉంది. చాలా కాలం స్టార్ గా కొనసాగిన మందాకిని ఆ తర్వాత పరిశ్రమకు దూరమైంది. ప్రస్తుతం 20 సంవత్సరాల తర్వాత తిరిగి పరిశ్రమలో ప్రవేశించేందుకు సిద్ధమైంది.అయితే ఆమె కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు ఆఫర్లను ఎందుకు వదులుకుందో కూడా తాజా చాట్ సెషన్ లో వెల్లడించింది. 1985లో విడుదలైన రామ్ తేరి గంగా మైలీ చిత్రంలో గంగా సింగ్ పాత్రతో మంచి గుర్తింపు తెచ్చుకున్న మందాకిని రీఎంట్రీకి సిద్ధంగా ఉంది. 1996లో షోబిజ్ ను విడిచిపెట్టింది మందాకిని. త్వరలో 'మా ఓ మా' అనే మ్యూజిక్ వీడియోలో కనిపించనుంది. మందాకిని కుమారుడు రబ్బిల్ ఠాకూర్ కూడా ఆ వీడియోలో కనిపించడం మరింత ప్రత్యేకం. సజన్ అగర్వాల్ దర్శకత్వం వహించిన ఈ పాట షూటింగ్ ఈ నెలాఖరులో ప్రారంభమవుతుంది. ఇటీవల ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో మందాకిని పునరాగమనంపై స్వయంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తన పునరాగమనం గురించి మీడియాతో మాట్లాడారు. "పాట చాలా బాగుంది. నేను అవును అని చెప్పవలసి వచ్చింది. నో చెప్పడానికి కారణం లేకపోలేదు. చాలా బ్యూటిఫుల్ అండ్ స్వీట్ సాంగ్ ఇది" అంటూ రిలీజ్ కి రెడీ అవుతున్న పాటను మెచ్చుకుంది. మందాకిని 20 ఏళ్లుగా షోబిజ్కు దూరంగా ఉంది. 'మా ఓ మా'తో కమ్బ్యాక్ ఎందుకు ఎంచుకున్నారని అడిగినప్పుడు ''నాకు ఆఫర్లు వస్తున్నాయి కానీ నాకు ఏమీ నచ్చలేదు కాబట్టి నేను అవును అని చెప్పలేదు. ఈ ప్రాజెక్ట్ కి ఓకే చెప్పడానికి ప్రత్యేక కారణం ఏమీ లేదు. నేను అతనికి చాలా సంవత్సరాలుగా తెలుసు.. మేము కుటుంబ సభ్యుల్లా కలిసి ఉన్నాం.. అని వెల్లడించారు.మందాకిని చాలా తరచుగా తల్లి పాత్రను పోషించింది. ఆమె పునరాగమన ప్రాజెక్ట్ లో మరోసారి తల్లిగా చూస్తాము. తెరపై తల్లిగా నటించే ఈక్వేషన్ గురించి అడిగినప్పుడు.. ''ఇది ఉత్తమ అనుభూతి.. మాతృత్వం తాలూకా అనుభూతి అని నేను భావిస్తున్నాను. తల్లి తన బిడ్డతో పంచుకునే సంబంధం స్వచ్ఛమైనది. ఇదే ఉత్తమమైన సంబంధం'' అని మందాకిని చెప్పింది.తన తల్లితో కలిసి తెరంగేట్రం చేయనున్న వారసుడు రబ్బిల్ మాట్లాడుతూ..తాను చిన్నప్పుడు సరిగా సినిమాలు చూడలేదని తెలిపాడు. మందాకిని అతనిని అడ్డగిస్తూ.. "నేటి సినిమాలు చాలా అధునాతనమైనవి. కాబట్టి 20 ఏళ్ల క్రితం తీసిన సినిమాలు నేటి తరానికి నచ్చలేదు. స్పష్టంగా చెప్పాలంటే.. అవి పాతవి. మీరు మళ్లీ చూడగలిగే సినిమాలు చాలా తక్కువ. సాధారణంగా మనం ఆ చిత్రాలను చూసినప్పుడు కూడా మనకు వింతగా అనిపిస్తుంది.. ఎందుకంటే ఈ రోజు సినిమాలు తీసే విధానంలో మార్పులు ఉన్నాయి.జోర్దార్ చిత్రంలో చివరిగా కనిపించిన మందాకిని డ్యాన్స్ డ్యాన్స్.. లడాయి.. కహాన్ హై కానూన్.. నాగ్ నాగిన్.. ప్యార్ కే నామ్ ఖుర్బాన్ .. ప్యార్ కర్కే దేఖో వంటి చిత్రాల్లోనూ ప్రస్తుతం నటిస్తోంది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com